చదవండి.. చదివించండి..
నేటి శుభోదయ
ప్రతిక్షణం.. ప్రజల కోసం...
నిజమైన వార్తలు... నమ్మకమైన పత్రిక
వార్తలు, ప్రకటనల కోసం సంప్రదించండి
మా వెబ్‌సైట్ www.netishubhodaya.com
వాట్సాప్ 9696571571
మీ నమ్మకం.. మా బాధ్యత.. శుభోదయంతో ప్రతి ఉదయం ప్రగతివైపు!

RNI TELTEL/2024/89620
తెలంగాణ
# నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

GK MEDIA Voice of People
CHANNEL NO. 433
SSLC CABLE NETWORK
SSLC కేబుల్ నెట్‌వర్క్‌లో వస్తుంది

ప్రచురణ : తెలంగాణ | సంపుటి 02 | సంచిక 354 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శుక్రవారం 02 - అక్టోబర్ - 2026 | వెల రూ. 5 /-



## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ : ప్రధాని మోదీ

- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

**నేటి శుభోదయ, న్యూ ఢిల్లీ :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో....

మిగతా 2వ పేజీ లో..

# పెండింగ్ లో ఉన్న 2 డీఏ లకు ఆమోదం
### - తెలంగాణ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

- ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ, డీఆర్ పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు
- 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి ఆమోదం
- డీఏల పెంపు వల్ల ప్రభుత్వ ఖజానాపై రూ. 2,500 కోట్ల భారం




**నేటి శుభోదయ, హైదరాబాద్ :** దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్లకు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బకాయిలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ సానుకూల నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను వారు ఈ సందర్భంగా వివరించారు. రెండు డీఏల వల్ల ప్రభుత్వంపై సుమారు రూ. 2,500 కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా ....

మిగతా 2 వ పేజీ లో..

## చరిత్రకు జీవం: నిజాంలు నీళ్లు తాగిన బావికి హైడ్రా పునరుజ్జీవం

- పాతబస్తీలోని చారిత్రక బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు కింద ఉన్న పురాతన బావి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరణ పనులు ప్రారంభం



- నిజాంల కాలంలో ఔషధ గుణాలున్న నీటిని అందించిన బావిగా ప్రత్యేక గుర్తింపు
- వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపకల్పన

## గచ్చిబౌలి హోటల్‌లో వ్యభిచారం గుట్టురట్టు.. పోలీసుల అదుపులో విదేశీ యువతులు

- నిర్వాహకులు, విటుడితో పాటు ముగ్గురు ఉజ్బెక్ యువతులు అరెస్ట్
- విశ్వసనీయ సమాచారంతో హోటల్‌పై పోలీసుల దాడి
- నిందితుల నుంచి నగదు, మొబైల్ ఫోన్లు స్వాధీనం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న గచ్చిబౌలి పోలీసులు



2

## 'సర్'లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు
### - తెలంగాణ ప్రధాన ఎన్నికల కమిషనర్

- 65 లక్షల మంది నోటీసులకు సమాధానం ఇచ్చారని వెల్లడి
- ఖైరతాబాద్ నియోజక వర్గంలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చామన్న సుదర్శన్ రెడ్డి
- సర్ ప్రక్రియను పొడిగించే ఉద్దేశం లేదని స్పష్టీకరణ




2

## తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి.. లేదంటే హైదరాబాద్ తగలబడిపోతుంది
### - దానం నాగేందర్



- హిమాయత్‌నగర్‌లో 20 వేల ఓట్లు తొలగించారని ఆరోపణ
- బీజేపీతో ఈసీ కుమ్మక్కైందంటూ దానం విమర్శలు
- తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్
- ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక

2

## మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?
### - సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

- రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ సవాల్
- రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు డిమాండ్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరిన కేటీఆర్
- తప్పు తేలితే శిక్షకు సిద్ధమన్న కేటీఆర్
- ప్రభుత్వ హామీలపై పోరాటం కొనసాగి-స్తామన్న కేటీఆర్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించు-కోలేదని కేటీఆర్ విమర్శించారు....



2

## ఖైరతాబాద్ ఉపఎన్నిక నోటిఫికేషన్ ఆపండి.. హైకోర్టుకు విజయారెడ్డి..

- ఖైరతాబాద్ ఉపఎన్నిక నోటిఫికేషన్‌పై హైకోర్టులో విచారణ
- నోటిఫికేషన్ నిలిపివేయాలని కోరుతూ విజయారెడ్డి పిటిషన్
- దానం నాగేందర్ ఎన్నికపై వేసిన పాత పిటిషన్ పెండింగ్‌లో ఉందని వాదన
- విచారణను మంగళవారానికి వాయిదా వేసిన న్యాయస్థానం



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ఖైరతాబాద్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయకుండా భారత ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. దివంగత మాజీ మంత్రి పి. జనార్ధన్ రెడ్డి కుమార్తె విజయారెడ్డి ఈ మేరకు ఉన్నత న్యాయస్థానంలో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు....

2

## ఎర్రవల్లి భూ సర్వే నివేదిక రెడీ..



- 325 సర్వే నంబర్‌లో 388 ఎకరాల పరిశీలన
- 244 మంది అనుభవదా-రులకు నోటీసులు
- వెలికట్టలో 118 మందికి నోటీసులు
- వెంకటాపూర్ రైతుల నుంచి అభ్యంతరాలు
- నివేదికపై ప్రభుత్వ నిర్ణయంపై ఉత్కంఠ

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న ఎర్రవల్లి భూముల సర్వే నివేదిక సిద్ధమైంది. రెవెన్యూ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖలు చేపట్టిన సర్వేకు సంబంధించిన పూర్తి నివేదికను అధికారులు సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతికి అందజేశారు. ఈ నివేదికను కలెక్టర్ నేడు ప్రభుత్వానికి సమర్పించనున్నారు. నివేదికలో ఏ అంశాలను పొందుపరిచారు? భూములపై ఎలాంటి వివరాలు వెల్లడవుతాయి? అన్నదానిపై ఆసక్తి నెలకొంది.

2

## పెండింగ్ లో ఉన్న
# 2 డీఏ లకు ఆమోదం
### - తెలంగాణ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

**మొదటిపేజీ తరువాయి..** పెరిగినట్లు మంత్రులు పేర్కొన్నారు. నిన్న ఒక్కరోజే 19,892 మెగావాట్ల విద్యుత్ వినియోగం నమోదైనట్లు వారు వెల్లడించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం నిన్నటితో వర్షాకాలం ముగిసిందని, ఈ ఏడాది సగటున 17 శాతం వర్షపాతం తక్కువగా నమోదైందని తెలిపారు. రాష్ట్రంలోని సుమారు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఎల్ నినో ప్రభావంపై కేబినెట్ అత్యవసర నివేదికను సిద్ధం చేస్తోందని మంత్రులు వివరించారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా 5,800 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయించినట్లు మంత్రులు వెల్లడించారు. వీటితో పాటు 'తెలంగాణ డిజిటల్ మీడియా అండ్ అడ్వర్టైజ్‌మెంట్ పాలసీ'కి కూడా రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వారు పేర్కొన్నారు.

## ఖైరతాబాద్ ఉపఎన్నిక నోటిఫికేషన్ ఆపండి..
### - హైకోర్టుకు విజయారెడ్డి..

**మొదటిపేజీ తరువాయి..** విజయారెడ్డి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, 2024 ఎన్నికల్లో దానం నాగేందర్ విజయాన్ని సవాల్ చేస్తూ తమ క్లయింట్ దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్ ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉందని గుర్తు చేశారు. ఆ ఎన్నికల అఫిడవిట్‌లో దానం నాగేందర్ తప్పుడు సమాచారం ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఈ పాత పిటిషన్‌పై తుది తీర్పు వెలువడే వరకు ఖైరతాబాద్ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయకుండా నిలిపివేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. వాదనలు విన్న హైకోర్టు, ఈ పిటిషన్‌పై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. కోర్టు తాజా నిర్ణయంతో ఖైరతాబాద్ ఉపఎన్నిక ప్రక్రియపై ప్రస్తుతానికి ఉత్కంఠ నెలకొంది.

## గచ్చిబౌలి హోటల్‌లో వ్యభిచారం గుట్టురట్టు..
## పోలీసుల అదుపులో విదేశీ యువతులు

**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ హోటల్‌ను కేంద్రంగా చేసుకుని విదేశీ యువతులతో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు గచ్చిబౌలి పోలీసులు గత రాత్రి ఆ హోటల్‌పై దాడి చేసి, నిర్వాహకులతో పాటు ఉజ్బెకిస్థాన్‌కు చెందిన ముగ్గురు యువతులను అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఢిల్లీకి చెందిన నిఖిల్ ప్రధాన నిర్వాహకుడిగా వ్యవహరిస్తూ, రామ్మోహన్ రెడ్డి అనే వ్యక్తితో కలిసి ఈ అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడు. పక్కా సమాచారంతో పోలీసులు హోటల్‌పై మెరుపు దాడి నిర్వహించి, నిర్వాహకులు నిఖిల్, రామ్మోహన్ రెడ్డితో పాటు విటుడు హర్షిత్ సింఘానియాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన ముగ్గురు యువతులను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఘటనా స్థలం నుంచి పోలీసులు రూ. 13,000 నగదు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో పట్టుబడిన యువతుల పాస్‌పోర్టులు, వీసాలు చెల్లుబాటులోనే ఉన్నాయని, వారు కొద్ది రోజుల క్రితమే నగరానికి వచ్చినట్లు తేలింది. ఈ ఘటనపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి, ఈ ముఠా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## 'సర్'లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు
### - తెలంగాణ ప్రధాన ఎన్నికల కమిషనర్

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 80 వేల మందికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. వారిలో 20 శాతం మంది సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 92 లక్షల మందిలో 65 లక్షల మంది నోటీసులపై స్పందించినట్లు చెప్పారు. నోటీసులు అందిన వారి ఇళ్ల వద్దకు బీఎల్‌ఓలు వెళ్లి సంబంధిత పత్రాలను తీసుకుంటున్నారని పేర్కొన్నారు. నోటీసులు అందిన కుటుంబ సభ్యులు అందరూ అందుబాటులో ఉండవల్సిన అవసరం లేదని, ఒక్కరు ఉండి, మిగిలిన అందరి కుటుంబ సభ్యుల వివరాలు ఇస్తే సరిపోతుందని అన్నారు. సర్ ప్రక్రియను మరోసారి పొడిగించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు.

## తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి.. లేదంటే హైదరాబాద్ తగలబడిపోతుంది : దానం నాగేందర్

**మొదటిపేజీ తరువాయి..** నగరంలో ఓట్ల తొలగింపు వ్యవహారం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఈ అంశంపై మాజీ మంత్రి దానం నాగేందర్ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీ తన వైఖరి మార్చుకోకపోతే ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ మొత్తం తగలబడిపోతుందని వ్యాఖ్యానించారు. హిమాయత్‌నగర్ డివిజన్‌లో సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం అధికారులు బీజేపీతో కుమ్మక్కై పనిచేస్తున్నారని దానం నాగేందర్ ఆరోపించారు. హిమాయత్‌నగర్ డివిజన్‌లోనే సుమారు 20 వేల ఓట్లను ఏకపక్షంగా తొలగించారని పేర్కొన్నారు. ఢిల్లీ కేంద్రంగా బీజేపీ నాయకులు వ్యవస్థీకృతంగా 'ఓట్ చోరీ'కి పాల్పడుతున్నారని విమర్శించారు. స్థానికంగా ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న ప్రజల ఓట్లను తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. తన నియోజకవర్గ పరిధిలో ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడే బాధ్యత తనపై ఉందని దానం నాగేందర్ తెలిపారు. తొలగించిన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈసీ స్పందించకపోతే నిరసనలు, ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ
### - ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి..** అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

## చరిత్రకు జీవం: నిజాంలు నీళ్లు తాగిన బావికి హైడ్రా పునరుజ్జీవం

**మొదటిపేజీ తరువాయి..**
హైదరాబాద్ నగరం అంటే కేవలం కాంక్రీట్ జంగిల్ కాదు, అడుగడుగునా చారిత్రక వైభవానికి, సాంస్కృతిక వారసత్వానికి నిలువుటద్దం. ముఖ్యంగా పాతబస్తీ గల్లీల్లో తిరిగితే శతాబ్దాల నాటి కథలు మనల్ని పలకరిస్తాయి. అలాంటి ఓ అద్భుతమైన చారిత్రక కట్టడానికి ఇప్పుడు పునరుజ్జీవం లభిస్తోంది. శివరాంపల్లిలోని 356 ఏళ్ల నాటి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ఇటీవలే పునరుద్ధరించి నగరానికి ఓ మణిహారంగా అందించిన 'హైడ్రా', ఇప్పుడు అదే చెరువు కింద ఉన్న ఓ పురాతన ఊట బావికి ప్రాణం పోస్తోంది. నిజాం నవాబులు సైతం ఔషధ గుణాలున్నాయని భావించి ఈ బావి నీరు తాగినట్టు చరిత్ర చెబుతోంది. అంతటి విశిష్టత కలిగిన ఈ బావి, కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో హైడ్రా దీని పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది. గత మార్చి 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ సమయంలోనే చెరువుకు ఆనుకుని ఉన్న ఈ చారిత్రక బావి ప్రాముఖ్యతను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీని చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి, తక్షణమే బావిని పునరుద్ధరించాలని ఆదేశించారు. దీంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. చెరువు అభివృద్ధి పనులను విజయవంతంగా పర్యవేక్షించిన 'విమోస్ టెక్నోక్రాట్స్' సంస్థకే ఈ బావి పునర్నిర్మాణ బాధ్యతలను కూడా అప్పగించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతుండగా, మరో రెండు, మూడు నెలల్లో ఈ బావి పూర్వ వైభవాన్ని సంతరించుకోనుంది. ఒకప్పుడు వంద ఎకరాల్లో విస్తరించిన బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు, కాలక్రమేణా కబ్జాలకు గురై కేవలం 4 ఎకరాలకు పరిమితమైంది. దీనిపై దృష్టి సారించిన హైడ్రా, హెచ్‌ఎండీఏ లెక్కల ప్రకారం 17 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విడిపించి చెరువుకు జీవం పోసింది. ఈ చెరువు కింద 1.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊట బావికి కూడా అంతే ఘనమైన చరిత్ర ఉంది. మూడవ నిజాం సికందర్ జా పాలనలో (సుమారు 1770) ప్రధాన మంత్రిగా ఉన్న నవాబ్ రుక్న్-ఉద్-దౌలా పేరు మీదుగా ఈ చెరువును నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి.చెరువు పరిసరాల్లోని ఔషధ మొక్కల వేర్ల నుంచి ప్రవహించే నీరు, సహజ సిద్ధంగా వడపోతకు గురై ఈ బావిలోకి చేరేదని, అందువల్ల ఈ నీటికి అద్భుతమైన ఔషధ గుణాలుండేవని చరిత్రకారులు చెబుతారు. ఈ స్వచ్ఛమైన నీటిని నిజాం పాలకులు తాగేవారని, ఎడ్ల బండ్లపై సుదూర ప్రాంతాలకు, చివరకు లండన్‌కు కూడా తరలించినట్లు కథలు ప్రచారంలో ఉన్నాయి. కానీ కాలక్రమేణా ఈ బావి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, మట్టితో నిండిపోయి తన నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయింది. హైడ్రా ఈ బావి పునరుద్ధరణను కేవలం ఒక కట్టడాన్ని బాగుచేయడంగా కాకుండా వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనం అనే మూడు అంశాల సమన్వయంగా భావిస్తోంది. నిర్లక్ష్యానికి గురైన ఈ చారిత్రక సంపదను తిరిగి ప్రజలకు అందించి, భవిష్యత్ తరాలకు నగర జల నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని హైడ్రా అధికారులు తెలిపారు. బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు, దాని కింద ఉన్న ఔషధ గుణాల బావి.. ఇవి హైదరాబాద్‌లోని ప్రకృతి ఆధారిత వైద్య విధానాలకు, నీటి సంరక్షణ జ్ఞానానికి నిలువెత్తు సాక్ష్యాలు. ఈ పునరుద్ధరణతో ఆనాటి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించే ప్రయత్నం జరుగుతోంది.

## మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?
### - సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

**మొదటిపేజీ తరువాయి..**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

## ఎర్రవల్లి భూ సర్వే నివేదిక రెడీ..

**మొదటిపేజీ తరువాయి..** ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో 388 ఎకరాలు, వెలికట్టలోని సర్వే నంబర్ 271లో అధికారులు సర్వే నిర్వహించారు. ఎర్రవల్లిలో 244 మంది అనుభవదారులకు, వెలికట్టలో 118 మందికి నోటీసులు ఇచ్చారు. అనంతరం ఆయా భూముల్లో క్షేత్రస్థాయిలో హద్దులు, కబ్జాపై ఉన్నవారి వివరాలను పరిశీలించారు. ఎర్రవల్లిలో ఎనిమిది రోజుల పాటు, వెలికట్టలో ఐదు రోజుల పాటు సర్వే కొనసాగింది. ఈ భూముల విషయంలో శివారు వెంకటాపూర్ గ్రామస్థులు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి చెందిన భూములు ఎర్రవల్లి సర్వే నంబర్ 325లో కలిసిపోయాయని వారు చెబుతున్నారు. ఇటీవల వెంకటాపూర్ రైతులు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ని కలిసి తమ సమస్యను వివరించారు. పాత రికార్డుల ఆధారంగా విచారణ జరిపి వాస్తవాలను తేల్చాలని కోరారు. ఈ అంశంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు సర్వే నంబర్ 325లో భూములు సాగు చేసుకుంటున్న రైతుల్లోనూ ఆందోళన ఉంది. దశాబ్దాలుగా తమ అధీనంలో ఉన్న భూముల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని వారు ఎదురుచూస్తున్నారు. సర్వే సందర్భంగా రైతులు తమ వద్ద ఉన్న పట్టా పాస్‌బుక్కులు, ఇతర పత్రాలను అధికారులకు చూపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మర్కూక్ మండల పరిధిలోని భూములపై లెక్కలు తేల్చాలని ఆదేశించిన నేపథ్యంలో ఈ సర్వే చేపట్టారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య అధికారులు ప్రక్రియను పూర్తి చేశారు. ఇప్పుడు కలెక్టర్ సమర్పించనున్న నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది కీలకంగా మారింది.

# క్రికెట్ అంటేనే బెస్ట్ స్పోర్ట్స్

- 6 వరకు డే అండ్ నైట్ మ్యాచ్ లతో క్రీడాభిమానులను ఉత్తేజపరుస్తున్న క్రికెట్ క్రీడాకారులు
- బీహార్ లో పూర్ణియా ఉమెన్ చాలెంజర్స్ 2026 టోర్నమెంట్ ను ప్రారంభించిన బీహార్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి లేశీ సిమ్హ్
- తొలి మ్యాచ్ లో విద్య విహార్ జట్టు మహా కాళీ జట్టు పై విజయం



**ఖమ్మం, సెప్టెంబర్ 24, నేటి శుభోదయ :** మహిళా క్రికెట్ క్రీడ విభాగంలో బీహార్ రాష్ట్రంలోని పుర్నియా ఉమెన్ ఛాలెంజర్స్ 2026 టోర్నమెంట్ సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 6 వ తేది వరకు టోర్నమెంట్ నిర్వహణ లో భాగంగా బీహార్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి లేశీ సిమ్హ్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడాకారులు డే అండ్ నైట్ క్రికెట్ మ్యాచ్లను ఎంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో క్రీడ పోటీలు జరగడం ఆనందదాయకమని క్రీడా పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు క్రీడాకారులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మహిళల క్రికెట్ టోర్నమెంట్ కు తన వంతు సహాయ సహకారాలను ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. అనంతరం నిర్వాహకులుమాట్లాడుతూఈ టోర్నమెంట్లో మహంకాళి ఎవెంజర్స్, విద్యా విహార వికింగ్స్, బెబ్లిన్ బర్డ్స్, దిఫ్లయెర్స్ గర్ల్స్, బిర్లా ఓపెన్ మైండ్స్, కీన్స్ ఆనంద్ ఏంజిల్ టీంలు పాల్గొంటున్నాయన్నారు .ఈ టోటల్ టోర్నమెంట్ క్రీడాకారులను విద్య బీహార్ హాస్టల్ లో వసతి భోజన వసతి ఏర్పాటు చేశారు. గత వారం రోజుల నుండి డిఎస్ఏ పూర్నియ గ్రౌండ్ ను టర్ఫ్ వికెట్ ను తయారు చేయడంలో స్థానిక నిపుణులతో బాబు సాని తోడ్పాటు చేయగా, లైట్ల వెలుతురులో ప్రతిరోజు రెండు మ్యాచ్ ల నిర్వహణ జరుగుతుందన్నారు.పూర్ణియా ఉమెన్ చాలెంజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్,ఆరు జట్లు గా విభగించారు,డి ఎస్ ఏ క్రికెట్ గ్రౌండ్ పూర్ణియా లో గెస్ట్ మినిస్టర్, రంజిత్ చౌదరి, మహాంకాలి గ్రూప్ మెయిన్ స్పాన్సర్, టోర్నీ కన్వీనర్ లు జయంత్ కుమార్, అభ్నిష్ కుమార్, రాజేష్ మీశ్రా క్రీడాకారులకు భోజన,,వసతి ఏర్పాటు చేశారన్నారు. బుధవారం పూర్ణియా డి ఎస్ ఏ క్రికెట్ గ్రౌండ్ మొదటి మ్యాచ్ మహా కాళీ గ్రూప్ విద్య విహార్ గ్రూప్ మధ్య జరిగిన మ్యాచ్ లో విద్య విహార్ టాస్ గెలిచి బ్యాటింగ్ చేయగా పది ఓవర్లలో 4వికెట్స్ కోల్పోయి 64 పరుగులు చేసారు,డే అండ్ నైట్ మ్యాచ్ లు ఉమెన్స్ క్రికెట్ లీగ్,మహిళలు ముందుకు రావాలని,వివిధ రాష్ట్రల నుండి రావడంతో నిర్వాహకులకు అభినందనలు వెల్లువెత్తాయి.100 మహిళలు, ఏ డబ్ల్యూ టి సి ఏ. డైరెక్టర్ సందీప్ ఆర్య, తెలంగాణ నుండి మహమ్మద్ మతీన్, దేవేందర్ శుక్ల ఖాన్వా దీపక్ శుక్ల, గుల్ షన్, అమర్,బాబు సైని నైనా, ఖుషీబు, స్కోరర్ ఖుషి,లు పాల్గొన్నారు.

# విజయయంతంగా ముగిసిన ఏ.ఐ.కె. ఎం. ఎస్ అఖిల భారత మహాసభ

**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఏఐకేఎంఎస్ మహాసభ ముగిసింది. పోరాటపటిమ గల ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిస్తూ, గత బృందంతో కొత్త నాయకులు నాయకత్వం వహించనున్నారు.ఫాసిస్ట్ దాడులు, కార్పొరేట్ దోపిడీ, భూస్వాముల అణచివేతను తిప్పికొట్టడానికి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంఘటితం కావాలని రైతులను ప్రేరేపించాలని కొత్త అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి కార్యకర్తలకు పిలుపునిచ్చారు; జీవనాధార భూమి, అడవులు, నదులను కాపాడటానికి బలమైన ఉద్యమాలను నిర్మించాలి. ఎరుపు రంగు నేపథ్యంలో ఆకుపచ్చ గీత, నాగలి, కొడవలితో కూడిన కొత్త జెండాను 4వ మహాసభ ఏఐకేఎంఎస్ మహాసభ ఆమోదించింది. అనేక రైతు సమస్యలు, నీటి సంక్షోభం తీవ్రత, అప్రజాస్వామిక చట్టాల రద్దు, సీఈసీ జ్ఞానేస్ కుమార్కి శిక్షించాలని తీర్మానాలు ఆమోదించింది. ఏఐకేఎంఎస్ 4వ మహాసభ నిన్న రాత్రి సుమారు 8.30 గంటలకు కామ్రేడ్ అజ్మీర్ సింగ్ హాల్ (ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్, ఖమ్మం)లో ముగిసింది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు కామ్రేడ్ నిర్భయ్ సింగ్ దుడికే, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జె.వి. చలపతి రావు తమ భుజాలపై మోపబడిన బాధ్యతలను వినయంగా స్వీకరిస్తూ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.గ్రామీణ భారతదేశ దోపిడీకి సంబంధించిన మూల సమస్యల పట్ల తమను తాము పునఃసమీక్షించుకోవాలని వారు అగ్రగామి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే, తమ పనితీరును మార్చుకుని, జీవనాధార భూమి, అడవులు, నదులను కాపాడటానికి బలమైన, పోరాట పటిమ గల ఉద్యమాలను నిర్మించేందుకు భూమిలేనివారు, వ్యవసాయ కార్మికులు, చిన్న, మధ్యతరహా రైతులను సంఘటితం చేయాలని వారికి పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్–బీజేపీ, ఇతర డబుల్ ఇంజన్ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల హక్కులపై చేస్తున్న ఫాసిస్టు దాడులను ప్రజా ఉద్యమాలను నిర్మించడం ద్వారా మాత్రమే తిప్పికొట్టగలమని వారు అన్నారు. వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ, ఆహార శుద్ధి, నిల్వ, మార్కెటింగ్ రంగాల నుండి అన్ని కార్పొరేషన్లు, దేశ, విదేశీ బహుళజాతి, కార్పొరేట్ సంస్థలను నిషేధించాలనే తమ డిమాండ్ను వారు నొక్కి చెప్పారు. ఈ నూతన సామ్రాజ్యవాద ధోరణి, రైతులపై భూస్వాముల దాడులను మరింతగా ప్రోత్సహించిందని, తెలంగాణ, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయల





రైతుల పోరాటాల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించాల్సిన సమయం ఆసన్నమైందని వారు పేర్కొన్నారు. రైతుల పోరాటానికి ఐక్య సంస్థగా ఎస్కేఎం అభివృద్ధిని ప్రశంసిస్తూ, వరి ధన్యానికి కేవలం 3 శాతం, గోధుమలకు ఒక శాతం కంటే తక్కువ మాత్రమే ధర పెంచడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. అంతకుముందు జరిగిన సమావేశం, కామ్రేడ్సుఆశిష్ మిట్టల్, సుధాకర్లను ఉపాధ్యక్షులుగానూ, కామ్రేడ్లు బాలచంద్ర, రమీందర్ సింగ్లను కార్యదర్శులుగానూ, కామ్రేడ్ చిట్టిపాలో వెంకటేశ్వర్లుని కోశాధికారిగా, కామ్రేడ్స్ వి. వెంకట్రామయ్య, గౌనీ ఐలయ్య, సుశాంతో ఝా, దేబాజిత్ చౌదరి, శంభు ప్రసాద్, ధరంపాల్ సింగ్, జెడ్.పి.ఎస్.సి. నుండి కామ్రేడ్ ముఖేష్ మలౌత్లను సభ్యులుగా కలిగిన 15 మంది సభ్యుల కేంద్ర కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకుంది. వ్యవసాయ పోరాటాలు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఈ సమావేశం తన జెండాను మార్చడం ప్రత్యేక ప్రాధాన్యతను ఇచ్చింది. ఆమోదించిన కొత్త జెండాలో ఎడమవైపున ఆకుపచ్చ పట్టీపై నిలువుగా ఏఐకేఎంఎస్ చిహ్నం, వెడల్పాటి ఎర్రటి ఆధారంపై రైతులు, వ్యవసాయ కార్మికుల సాంప్రదాయ చిహ్నాలైన నాగలి, కొడవలి ఉన్నాయి. కార్పొరేషన్ల దాడులు తీవ్రతరం అవుతున్న కొద్దీ, పోరాటాలలో భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగ భాగస్వామ్యం పెరగడం ఖాయమనీ, పోరాటంలో ఇరు వర్గాల ఐక్యతకు జెండా ప్రతీకగా నిలవాలనే వాస్తవాన్ని గుర్తించి ఈ జెండాను రూపొందించారు.ఈ సమావేశం 17 తీర్మానాలను పరిశీలించి, రాబోయే పోరాటాలకు మార్గనిర్దేశం చేసేందుకు వాటిని ప్రత్యేక అంశాలుగా అమోదించింది. వీటిలో పెద్ద ఆనకట్టలకు వ్యతిరేకత; కరువు, వరదల శాస్త్రీయ నిర్వహణకు మద్దతు; కెన్ బెట్వా నదుల అనుసంధానానికి వ్యతిరేకత; రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ సమస్యను పరిష్కరించడం, నదీతీర ప్రాంతాల సూత్రాన్ని అమలు చేయడం, వ్యవసాయ–వాతావరణ మండలాలకు అనుగుణంగా పంటల సరళిని మార్చడం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను (ఎఫ్ టిఏఎస్), ముఖ్యంగా అమెరికాతో ఒప్పందాన్ని వ్యతిరేకించడం, ఈ–20 పెట్రోల్ కోసం ఆహార ధాన్యాల నుండి ఇథనాల్ ఉ త్పత్తిని ప్రోత్సహించడాన్ని వ్యతిరేకించడం, కొనుగోలుకు హామీ ఇస్తూ సి2+50 శాతం వద్ద కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) అమలు, వ్యవసాయ కార్మికులతో సహా రైతులందరికీ రుణమాఫీ, ఆత్మహత్యలను ఆపడం, పేదరికాన్ని తగ్గించామన్న ప్రభుత్వ తప్పుడు వాదనలను ఖండించడం, గల్ఫ్, ఇరాన్, గాజా, లెబనాన్, సిరియాలపై సామ్రాజ్యవాద యుద్ధాలనూ, ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్నీ ఖండించడం; పెరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా, యుఏపిఏ, ఎన్ ఎస్ఏ వంటి నల్ల చట్టాలను రద్దు చేయడం, వాటి కింద నిర్బంధంలో ఉన్న ఖైదీలందరినీ బేషరతుగా విడుదల చేయడం, భూ గరిష్ఠ పరిమితిని తగ్గించి, పేదలకు భూమిని పంపిణీ చేయడం, వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టాన్ని రూపొందించడం వంటివి ఉన్నాయి. కార్పొరేట్ జోక్యం, ఆధిపత్యాలకు వ్యతిరేకంగా, బలవంతపు నిర్వాసితానికి వ్యతిరేకంగా, అటవీ హక్కుల అమలు కోసం, ఈ చట్టాల కింద గ్రామ సభల అధికారాలను నిరాకరించే ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా, ఎం ఎం డిఆర్ చట్టానికి సవరణలకు వ్యతిరేకంగా, అలాగే, సీఈసీ జ్ఞానేష్ కుమార్ తొలగించి అరెస్టు కోసం చేయాలని డిమాండ్ చేస్తూ మహాసభ తీర్మానాలు చేసింది.సుమారు 100 మంది వాలంటీర్లు రోజుల తరబడి చేసిన కృషిని అభినందిస్తూ ప్రతినిధులందరూ గట్టిగా చప్పట్లు కొట్టి వారిని వేదికపైకి ఆహ్వానించడం, ఆ తర్వాత 'అరుణోదయ' బృందం 'కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్' గీతాన్ని ఆలపించడంతో ఈ మహాసభ ముగిసింది ఈ విలేకరుల సమావేశంలో జాతీయ దుడికె నిర్భయ సింగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి జేవీ చలపతిరావు జాతీయో ఉపాధ్యక్షులు టి సుధాకర్ ఆశిష్ మిట్టల్, జాతీయ కార్యదర్శి రవీందర్ సింగ్ పాటియాల, జాతీయ కార్యవర్గ సభ్యులు వి వెంకట్రామయ్య, గోని ఐలయ్య, తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. నంబర్లను సంప్రదించాలన్నారు.

# నున్నా మాధవరావు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల 33వ డివిజన్‌లో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నున్నా మాధవరావు భౌతికకాయానికి కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా నున్నా మాధవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకుని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ తరపున అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అర్బన్ స్పోక్స్‌పర్సన్, వైస్ ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాసరావు, పాలకుర్తి నాగేశ్వరరావు, శంకర్ నాయక్, గాదె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ





**తల్లాడ, ఖమ్మం రూరల్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** జిల్లాలో పలు కుటుంబాలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం పరామర్శించారు. తల్లాడ లో గువ్వల రామిరెడ్డి, గొల్లగూడెం గ్రామంలో గుండేటి కేశవ రెడ్డి ఇటీవల మరణించగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి వారి నివాసాలకు వెళ్లి మృతుల చిత్రపటాల వద్ద మంత్రి నివాళులు అర్పించారు. అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాలో అజ్మీర వెంకన్న తల్లి సుక్కమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులు అజ్మీర భాస్కర్, అజ్మీర కృష్ణలను పరామర్శించారు. --- గోపిశెట్టికి పరామర్శ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు అస్వస్థతకు గురవగా తల్లాడ లోని వారి నివాసానికి వెళ్లి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మువ్వా విజయబాబు, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి, ఫోట్రూ అర్జున్ రావు, తోట వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు కాటేపల్లి కిరణ్, యాసా శ్రీకాంత్, పాపా నాయక్, పలువురు సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు మనుమరాలు తారిణి పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లిలో మాధురి మధు ఆధ్వర్యాన అన్నప్రసాద వితరణ



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మనుమరాలు తారిణి పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ప్రముఖ వ్యాపారవేత్త,మున్నూరుకాపు సంఘం పట్టణ అధ్యక్షుడు మానుకోట మాధురి మధు–మంగతాయారు దంపతులు అన్నప్రసాదం వితరణ గావించారు. వద్దిరాజు రవిచంద్ర–విజయలక్ష్మీ దంపతుల కుమారుడు నిఖిల్ చంద్ర–అనీల దంపతుల చిన్న కూతురు తారిణి పుట్టినరోజు సందర్భంగా మధు–మంగతాయారు దంపతులు గురువారం సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రి వద్ద రోగులు,వారి సహాయకులకు అల్పాహారం అందజేశారు. ఆ తర్వాత మధ్యాహ్నం సాయిబాబా ఆలయంలో సుమారు 500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ గావించి తారిణికి తమ ఆశీస్సులు అందజేశారు.

# ఖమ్మం టూ వీలర్ మెకానిక్ కుటుంబానికి బీమా చెక్కు అందజేత



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్ కి చెందినటువంటి మెకానిక్ దేవరకొండ నాగాచారి గత 25 సంవత్సరాలుగా మెకానిక్ వృత్తిలో కొనసాగుతూ మే 27 న ప్రమాద వశాత్తు మృతి చెందాడు. మృతుడికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు ఇన్సూరెన్స్ చేయించడం తో నామిని అయిన నాగ చారి భార్య దేవరకొండ శిరీష కి యూనియన్ బ్యాంక్ నుండి నాలుగు లక్షల రూపాయల చెక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం రీజనల్ హెడ్ కే వెంకట్రావు, డిప్యూటీ రీజనల్ హెడ్ ఎం సుధాకర్ రావు, ఓల్డ్ కలెక్టరేట్ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఆర్ వీర వసంతరావు, రవితేజ చేతుల మీదగా యూనియన్ సమక్షంలో నామిని భార్య శిరీష కు చెక్కును అందజేశారు . అనంతరం యూనియన్ అధ్యక్షుడు వంగాల కొండలరావు మాట్లాడుతూ ప్రమాదం అనేది చెప్పి రాదని కావున ప్రమాద బీమా అవసరమని ప్రతి ఒక్క మెకానిక్ సోదరుడు ప్రమాద బీమాను చేయించుకోవాల్సిందిగా సూచించారు . యూనియన్ లో సభ్యత్వం ప్రతి ఒక్క టూ వీలర్ మెకానిక్ తీసుకోవాలని అట్టి వారికి యూనియన్ అన్నివేళలా సాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నున్న అప్పారావు, ప్రధాన కార్యదర్శి లింగనబోయిన మురళి, కోశాధికారి బల్లి నాగేశ్వరరావు, ప్రచార కార్యదర్శి భైరోజు శేషు, ఆవుల నరసింహారావు , మధు, భద్రం పరశురాం, నరేష్, విజ్ఞాన్ తదితర మెకానిక్ సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వల్లభనేని గురవయ్య కి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా, కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామం నందు మాజీ ఆర్టివో మెంబెర్,బీఆర్ఎస్ నాయకుడు వల్లభనేని రామారావు తండ్రి గురవయ్య దశదిన ఖర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గురవయ్య ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మాజీ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, షేక్ మక్బుల్, నాగండ్ల కోటేశ్వరరావు, కూరాకుల వలరాజు, బిక్కసాని జస్వంత్, నాయకులు కట్టా కృష్ణార్జునరావు, బాబ్జి,దేవభక్తిని కిషోర్,గాదె అనిల్, సురేష్,గుత్తా రవి, మాధంశెట్టి హరిప్రసాద్, మెంటం రామారావు, నున్నా శ్రీనివాసరావు,చెరుకూరి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ పరామర్శ



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వల్లభనేని గురవయ్య సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, శాసనమరుఖబతాతా మధుసూదన్ హాజరై గురవయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అదే విధంగా విద్యుత్ షాక్‌తో మృతి చెందిన మహిళా రైతు తాత ఉమా కుటుంబాన్ని ఎమ్మెల్సీ, మధుసూదన్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేణు, ముత్యాల సత్యనారాయణ, పున్నం వీరేందర్, ముత్యాల వెంకట అప్పారావు, రావూరి శ్రీనివాసరావు, రాందాస్, తాత వెంకన్న, వేగ్గలం నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 200 కోట్లతో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు : రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి

- **ఏదులాపురం మున్సిపాలిటీలో టీజీఎన్ పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం**
- **గృహజ్యోతి లబ్ధిదారులకు రూ. 40.19 కోట్ల సబ్సిడీ వర్తించినట్లు వెల్లడి**







**ఖమ్మం, ఏదులాపురం మున్సిపాలిటీ, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** పాలేరు నియోజకవర్గంలో, ప్రత్యేకంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి రూ.205 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. గురువారం వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తరుణీ హట్ ప్రాంగణంలో టి జి ఎన్ పి డి సి ఎల్ డివిజన్ కార్యాలయం, విద్యుత్తు రెవెన్యూ కార్యాలయ భవనాన్ని కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు.--- గృహ జ్యోతి లబ్ధిదారులకు రూ. 40.19 కోట్ల సబ్సిడీవినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా కొరకు 33కేవీ ఇంటర్ లింకింగ్ లైన్ ఫీడర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత రెండేళ్లలో 632 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయించామని, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల్లో నాలుగు సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. పాలేరు నియోజకవర్గంలో గత రెండేళ్లలో గృహ జ్యోతి లబ్ధిదారులకు రూ. 40.19 కోట్ల సబ్సిడీ వర్తించినట్లు తెలిపారు. మోడల్ సోలార్ గ్రామం పథకం లో భాగంగా.. నేలకొండపల్లిలోని చెరువుమాదారంలో 1,350 మంది గృహ వినియోగదారులకు రూ. 15.66 కోట్ల వ్యయంతో 2,709 కే డబ్ల్యూ సామర్థ్యంతో సౌర విద్యుత్ పలకల పనులు పురోగతిలో ఉన్నాయని, అలాగే రైతుల కోసం రూ. 31.08 కోట్లతో సౌర విద్యుత్ సౌకర్య పనులు చేపట్టినట్లు తెలిపారు. అత్యవసర విద్యుత్ పునరుద్ధరణ కోసం విద్యుత్ అంబులెన్స్(ఈఆర్టీ వాహనం)ను అందుబాటులోకి తెచ్చామని వివరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, టీజీఎన్ పీడీసీఎల్ డైరెక్టర్ మధుసూదన్ రావు, ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస చారి, డీఈ నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షులు బానోత్ కిషోర్ నాయక్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, పలువురు కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జిఎఫ్ క్రీడల్లో ముస్లిం మైనారిటీ గురుకులం గర్ల్స్ 2 విద్యార్థినిలు ప్రతిభ





**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం లో నిర్వహించిన ఎస్ జిఎఫ్ క్రీడా పోటిల్లో ఖమ్మం ముస్లిం మైనారిటీ గర్ల్స్ 2 విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారు.అండర్ 14 గర్ల్స్ కబడ్డీ విభాగం లో మొదటి స్థానంలో, వాలీబాల్ ద్వితీయ స్థానం,అండర్ 17 విభాగం లో 100 మీటర్ల పరుగు పందెం లో మొదటి స్థానం, కబడ్డీ ద్వితీయ స్థానం లో, హాకీ లో స్టేట్ కీ సెలక్ట్, రెజ్లింగ్లో 6 గురు రాష్ట్ర స్థాయి కీ ఎంపిక అయ్యారు.కఠిన పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి , పిఈటి సైదాబి, త్రివేణి,హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారులను అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా డిఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో వైద్య శిబిరం







**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ (డిఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో ఈశ్వరమ్మ ప్రశాంతి సదన్ మహిళా వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం నిర్వహించారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. దేవి మానస పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్య పరీక్షలు నిర్వహించి, వృద్ధులకు ఆరోగ్యంపై అవసరమైన సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఎన్ఏఎల్ఎస్ఏ సీనియర్ సిటిజన్స్ పథకం–2016, అలాగే తల్లిదండ్రులు, వృద్ధుల నిర్వహణ, సంక్షేమ చట్టం–2007 పై డిఎల్ఎస్ఏ ద్వారా అవగాహన కల్పించారు. వృద్ధులకు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయం, వారి హక్కులు, చట్టపరమైన రక్షణ తదితర అంశాలను వివరించారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ డాక్టర్ బి. వేణుమాధవ్ రావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. కృష్ణ చైతన్య, కమ్యూనిటీ హెల్త్ అధికారులు,ఎఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు సహకరించారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీకి ఎంపికైన క్రీడాకారులకు జెర్సీలు అందజేత

- **మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ప్రదానం చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఈ నెల రెండో తేదీ నుంచి జరగనున్న జూనియర్ బాలుర, సబ్ జూనియర్ బాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు. ఆదివారం రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జెర్సీలు ప్రదానం చేశారు. పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఈ సందర్భంగా క్రీడా దుస్తులు అందజేశారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంచి శిక్షణ అందుతోందని, ఈ పోటీల్లో ప్రతిభ చాటి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ క్రిస్టఫర్ బాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు..

## సామాన్యుడి వజ్రాయుధం సమాచార హక్కు చట్టం : తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.వి.శ్రీనివాసరావు

**ఖమ్మం, అక్టోబర్ 1 నేటి శుభోదయ :** సమాచార హక్కు చట్టం సామాన్య పౌరుడికి వజ్రాయుధం వంటిదని తెలంగాణ సమాచార హక్కు చట్టం కమిషనర్ పి.వి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఎస్ ఆర్ బి జిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల లో ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన జరిగిన సమాచార హక్కు చట్టం -స్వరూప స్వభావాలు అనే అంశంపై జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. చట్టాలు,చరిత్ర, గతం వర్తమానం భవిష్యత్తు గురించి విద్యార్థులుఅధ్యయనం చేయాలని సూచించారు. కళాచరిత్రను ఈనాటి విద్యార్థులు తెలుసుకోవాలని పేర్కొన్నారు శ్రీశ్రీ లాంటి కవులు సందర్శించిన కళాశాల లో చదువుతున్నామని సగర్వంగా నిలవాలని కోరారు. జవాబుదారితనం ఉండాలనే ఆలోచనతో ఈ చట్టం వచ్చిందని, పౌర సమాజానికి పారదర్శకత ఉండాలనే ఆకాంక్ష తో ఆర్టిఐ-2005 లో సమాచార హక్కు చట్టాన్ని రూపొందించారని తెలిపారు. విద్యార్థులు సామాజిక అవగాహన తోపాటు ,పౌరబాధ్యతలను గుర్తెరిగి వ్యవహరించడం ముఖ్యమన్నారు. రాజ్యాంగ వ్యవస్థల గురించి అవగాహన ఈకలిగిఉండటం అనివార్యమని వెల్లడించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏఎల్ ఎన్ శాస్త్రి,




ఎగ్జామ్స్ కంట్రోలర్ డా.రమాసత్యవతి,పూర్వ విద్యార్థి వంజాకులలక్ష్మీనారాయణ ,గెంటేలనారాయణరావు మనుమడు శ్రీనివాసరావు, అధ్యాపకులు బంగారా, డా.వైరవివర్ధన్,డా.లక్ష్మణరావు,పి.నరసింహారావ, అజిత్, అప్పారావు కె.శ్రీనివాస్, వివిధ విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు., నందిరామయ్య, జిల్లా నాయకులు,ఆర్ రమేష్ బి దేవరం,నాయకులు ఆర్ దామోదర్,బి బాబన్న కిషోర్ రమేష్, రమ ,సత్తెమ్మ,పుష్ప,జమున,లావణ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రమీల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని పాత సిపిఐ ఆఫీస్ పక్కన, నెహ్రూ నగర్‌లోని ప్రమీల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు గురువారం ప్రమీలా హాస్పిటల్ నిర్వాహకులు పిట్టల నాగేశ్వరరావు, శ్రీకాంత్ రాజా ఆధ్వర్యంలో★ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఆరోగ్య శిబిరంలో ముఖ్యంగా బోన్ స్ట్రెంత్ (ఎముకల బలం) పరీక్షలను నిర్వహించారు. ఎముకలు బలహీనపడటం వల్ల ఎముకలు విరగడం, కీళ్ల సమస్యలు తదితర ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్థో సర్జన్ డాక్టర్ గుర్రం వినీల్ ఎముకల బలం ఏ స్థాయిలో ఉందో పరీక్షించి, బోన్ స్ట్రెంత్ తగ్గినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు, అవసరమైన వైద్య సూచనలపై శిబిరానికి వచ్చిన వారికి అవగాహన



కల్పించారు.ఈ ఉచిత ఆరోగ్య శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ప్రమీలా హాస్పిటల్ నిర్వాహకులు పిట్టల నాగేశ్వర రావు, శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన



ఈ ఉచిత ఆరోగ్య శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

## కొత్తగూడెం ఐఎంఏ హాలులో ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

- **శిక్షణను సద్వినియోగం చేసుకొని లక్ష్యాన్ని సాధించాలి: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**






**ఖమ్మం, కొత్తగూడెం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖ, సింగరేణి సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణ తరగతులు గురువారం కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ హాజరై శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు పలు సూచనలు చేశారు.స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికైన 200 మంది అభ్యర్థులకు 60 పని దినాల పాటు ఉచిత శిక్షణ అందించనున్నారు. వివిధ అంశాల్లో నైపుణ్యం కలిగిన అధ్యాపకులతో నాణ్యమైన శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆర్ఐ ఆపరేషన్స్ బి. రవి ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచిత మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ పట్టుదలతో చదివి, నిరంతరం సాధన చేస్తేనే పోలీస్ ఉద్యోగ లక్ష్యాన్ని సాధించగలరని అభ్యర్థులకు సూచించారు. శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరై అధ్యాపకులు అందించే సూచనలు, శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పోటీ పరీక్షల్లో ప్రశ్నలను సరిగ్గా అర్థం చేసుకొని, సమయపాలనతో సమాధానాలు రాసే విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి అభ్యర్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని, క్రమశిక్షణతో చదువుతూ, నిరంతరం సాధన చేయాలని అన్నారు. సరైన ప్రణాళిక, సమయపాలన, కష్టపడి చదవడం, పట్టుదలతో ముందుకు సాగితే ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలను సాధించవచ్చని ఎస్పీ తెలిపారు.పోలీస్ శాఖ, సింగరేణి సంస్థ సంయుక్తంగా కల్పిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని అభ్యర్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాలను సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, సింగరేణి వెల్ఫేర్ డీజీఎం సునీల్ కుమార్, ఆర్ఐ ఆపరేషన్స్ బి. రవి, అధ్యాపక బృందం, పోలీస్ అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్లినికల్ శిక్షణ కొరకు అక్టోబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలి : జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

**ఖమ్మం, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2024 సంవత్సరం నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు క్లినికల్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తిగల విద్యార్థినీ, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి సమీకృత జిల్లా కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో అక్టోబర్ 15 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్.జి.ఎఫ్. సౌత్ ఓవరాల్ ఛాంపియన్స్ గా శ్రీ చైతన్య విద్యార్థులు



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** స్థానిక మమత హాస్పిటల్ రోడ్డు నందు గల శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు గత మూడు రోజులుగా ( సెప్టెంబర్ 28 నుండి 30 వరకు) సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో జరిగిన ఖమ్మం అర్బన్ సౌత్ మండల్ లెవెల్ లో అండర్ 14 గర్ల్స్ అండ్ బాయ్స్ అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగంలో, కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్, వంటి క్రీడలు నిర్వహించబడ్డాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ మండల ఎం.ఈ.ఓ. శైలజ లక్ష్మి విచ్చేసి బహుమతి ప్రధానం చేశారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. విద్యాసంస్థల చైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మా విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన చేయగలరని తెలిపారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలు అనేవి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఒక వేదిక అని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల డీ.జీ.ఎం. చేతన్ మాథూర్, స్కూల్ ప్రిన్సిపల్ లు టీ.ఎల్.ఎన్. శర్మ, నాగప్రవీణ, వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి, జోనల్ పి.ఈ.టి నాగరాజు పి.ఈ.టిలు శివకృష్ణ, రమేష్, వెంకట్, నవ్య, సునీత, హుస్సేన్, జాన్ లు గెలుపొందిన విద్యార్థులు పాల్గొన్నారు.14-లోపు

వాలీ బాల్ బాలురు మొదట బహుమతి ఖో-ఖో
బాలలు, బాలికల విభాగాల్లో రెండవ బహుమతి
కబడ్డి బాలికలు మొదటి బహుమతి17-లోపు
వాలీ బాల్ బాలికలు మొదటి బహుమతి17-లోపు కబడ్డి
బాలికలు మొదటి బహుమతి17-లోపు ఖో-ఖో
బాలికలు రెండవ బహుమతి14-లోపు 400మీ
రన్నింగ్ బాలురు మొదటి బహుమతి14-లోపు 100 మీ
రన్నింగ్ బాలురు మొదటి బహుమతి17-లోపు 400మీ
రన్నింగ్ బాలురు రెండవ బహుమతి17-లోపు 400మీ
రన్నింగ్ బాలురు మూడవ బహుమతి17-లోపు
400మీ రన్నింగ్ బాలికలు మూడవ బహుమతులు సాధించారు.

## మతోన్మాద శక్తులను తరిమి కొట్టాలి, సమైక్యత సార్వభౌమత్వాన్ని కాపాడాలి : తంజీమ్ -ఎ -ఇన్సాఫ్ నేత మొహమ్మద్ సలాం.



**ఖమ్మం, కొణిజర్ల, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** రోజు రోజు కి దేశంలో మతోన్మాద శక్తులు భక్తి పేరుతో గ్రామాల్లో ప్రజలను విడదీసి వరాల మధ్యలో లబ్ది కోసం రాజకీయ లబ్ధి కోసం ప్రజలను ప్రక్క దోవ ప ట్టిస్తున్నార ని ప్రజలు ఐక్యంగా అప్రమత్తంతో మతోన్మాద శక్తులను తరిమి కొట్టాలని తాంజీమ్ -ఎ -ఇన్సాఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మొహమ్మద్ సలాం పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి స్థానిక కొణిజర్ల లో ఎస్ కే రజాక్, సైదులు అధ్యక్షతన కొణిజర్ల గ్రామ శాఖ ,ఇన్సాఫ్ ,మహా సభ జరిగింది. ముఖ్య అతిధిగా మహమ్మద్ సలాం మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలను చైతన్య పరచాలని, ప్రజలు ప్రక్క దోవ పట్టకుండ ఐక్యతను చాటి చెప్పాలని ముస్లిం మైనార్టీల పై ఎస్ సి, ఎస్ టి ల పై జరుగుతున్నా దాడులు వేధింపులు, ప్రార్థన స్థలాల కూల్చివేత,పూర్తిగా ఖండించాలని, ఓటు బ్యాంకు రాజకీయాలు చేసి వారి ని బుద్ధి చెప్పాలని మైనార్టీ హక్కుల సాధన కోసం పోరాటలు చెయ్యాలని వారు పిలుపునిచ్చారు ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వాలు తమ హక్కులను కాలా రాస్తున్నారని మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సాధించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జెడ్పీటీసి సభ్యులు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు స్వర్ణ రమేష్, చింతల అది రెడ్డి, ఎస్ కే మహబూబి, తోటపల్లి సీతారాములు, ఇన్సాఫ్ నాయకులు ఎండీ. ముజామ్మిల్ అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కొనిజర్ల గ్రామ శాఖఅధ్యక్షుడు, ఎస్.కె సైదులు. ప్రధాన కార్యదర్శి గా ఎస్కే రజాక్ ఉపాధ్యక్షులుగా ఎస్.కె మదర్ బి సహాయ కార్యదర్శిగా ఎస్ కే హస్సాన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్కే పాషా కోశాధికారిగా కమిటీ సభ్యులు గాఎస్కే గౌషాబి ఎస్.కె నశీనా ఎస్ కే ఇమ్రాన్ బి ఎస్.కె బేగం లను మహాసభలో ఎన్నుకున్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్ష

**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని కొణిజర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2025 మార్చి 15 న నమోదైన కేసులో గౌరవ న్యాయస్థానం నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్ష విధించింది.--- కేసు వివరాలు:కొణిజర్ల మండలం, మల్లుపల్లి గ్రామం,గ్రామపంచాయతీ పంప్ ఆపరేటర్ అయిన దారావత్ సీతారాములు,(48 సం,,) అనే వ్యక్తి అదే గ్రామంలో బానోత్ బాలాజీ ఇంటి వద్ద డ్రైనేజి చెత్త తీసే విషయంలో తరుచు గొడవపడుతూ, ఉద్దేశ్యపూర్వకంగా తన చేతిలో ఉన్న పికాసి పార తో బాలాజీ తలపై కొట్టగా తలపగిలి తీవ్ర రక్త గాయం అవడంతో బాధితుల ఫిర్యాదు తో కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో కొణిజర్ల పీఎస్ క్రైమ్ నం. 66/2025, SC.No. 52/2025, సెక్షన్ 109(1) BNS కింద కేసు నమోదైంది.నిందితుడిపై నేరం రుజువు కావడంతో సెక్షన్ 109(1) BNS కింద ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష (RI)తో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ గౌరవ న్యాయస్థానం: రెండోవ అదనపు జిల్లా & సెషన్స్ కోర్టు,ఇన్‌చార్జి కోర్టు: స్పెషల్ ఉమెన్ కోర్టు–ఐదోవ అదనపు జిల్లా & సెషన్స్ కోర్టు,గౌరవ న్యాయమూర్తి శ్రీ వాసుకుల శ్రీనయ్య తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 3 నెలల జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.ఈ కేసులో దర్యాప్తు అధికారిగా ఎస్సై G. సూరజ్, వ్యవహరించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్: శ్రీమతి P.V.D. లక్ష్మి ,కోర్టు కానిస్టేబుల్ P. మల్లిక్ హరి రావు, కోర్టు లైజన్ ఎస్సై K. శ్రీకాంత్, హోంగార్డ్ అధికారి సయ్యద్ యూసఫ్ సేవలందించారు.

# జల్లేపల్లిలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆరోగ్య పరీక్షలు





**తిరుమ లాయ పాలెం, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ :** జల్లేపల్లి గ్రామంలో గురువారం నాడు గర్భిణీలకు థైరాయిడ్, రక్తహీనత ,షుగర్ బీపీ వంటి తదితర పరీక్షలు చేయించుకొనుటకు ఆరోగ్య సిబ్బంది వారికి అవగాహన కల్పించారు, అలాగే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు హ్యాండ్ వాష్, ఇమినైజేషన్ ఏఎన్ సి చెక్ అప్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం సిస్టర్ బి. పార్వతి మాట్లాడుతూ సీజన్ మారుతున్న తరుణంలో సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలు తదితర అంటూ వ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు, బాలింతలు, గర్భిణీలు తగిన జాగ్రత్తలు తీసుకుని పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు మంచి ఆహారం ఆకుకూరలు, కాయగూరలు బలమైన ఆహారం తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె కోరారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే మమ్మల్ని సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మలుసూరమ్మ, పద్మ ఆశా వర్కర్ కవిత, గర్భిణీలు, అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** త్రివేణి పాఠశాలలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి, భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశం ద్వారా వారి దేశ సేవ, సత్యం,అహింస, క్రమశిక్షణ, నిరాడంబరత, దేశభక్తి, వంటి మహోన్నత విలువలను విద్యార్థులు ఆచరించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాన్ని, ప్రతి ఒక్కరు అనుసరించాలని దేశ అభివృద్ధిలో యువత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలాగే లాల్ బహుదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను ఆయన స్ఫూర్తిదాయకమైన జీవన విధానాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గాంధీజీ, శాస్త్రీజీ మరియు వివిధ దేశభక్తుల వేషధారణలలో పాల్గొని వారి జీవిత విశేషాలను తెలియజేస్తూ ప్రసంగాలు, దేశభక్తి గీతాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న, ముస్తఫా, బాలాజీ, క్యాంపస్ ఇంచార్జ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో భారీగా చేరికలు

- **ఖమ్మం రూరల్ మండలం ఎంవీ.పాలెం, తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు, కేశవాపురం గ్రామాల నుంచి 50కుటుంబాలు చేరిక**
- **బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీల నుంచి వలస**
- **కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** పాలేరు నియోజకవర్గంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరుతున్నారు. వివిధ పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎంవీ. పాలెంకు చెందిన సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీలకు చెందిన 25 కుటుంబాల వారు, తిరుమలాయపాలెం మండలంలోని కేశ్వాపురం, పిండిప్రోలు గ్రామాల నుంచి బీఆర్ఎస్, సీపీఎం, ఎంఎల్ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు మొత్తం 50 కుటుంబాల వారు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ లో చేరారు. వీరికి మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిండిప్రోలు గ్రామాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారని, మంత్రి పొంగులేటి అక్కడ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్లు పూర్తిచేయిస్తున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామని తెలిపారు. పొంగులేటి నాయకత్వాన్ని నచ్చి, మెచ్చి, అభివృద్ధిని కాంక్షిస్తూ కాంగ్రెస్ గూటికి చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పార్టీలో చేరిన వారందరికీ నిరంతరం అండగా నిలుస్తామని అభయమిచ్చారు.ఈ కార్యక్రమాల్లో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, కొప్పుల అశోక్, మాజీ ఎంపీపీ మంగీలాల్, మందపల్లి నాగమణి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు దూదిమెట్ల వెంకట్, నాయకులు దొడ్డా గురవయ్య, షేక్ సలీం, రాయండ్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని హరిణి హత్య కేసులో నిందితుడి అరెస్ట్



**ఖమ్మం, కొత్తగూడెం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థిని ఇంద్రపల్లి హరిణి హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడు దేవరకొండ పవన్ కుమార్‌ను జూలూరుపాడు పోలీసులు అరెస్ట్ చేశారు.22.09.2026న మధ్యాహ్నం సుమారు 3 గంటల నుంచి 5 గంటల మధ్యలో వెంగన్నపాలెం గ్రామంలోని తన ఇంటి వద్ద ఇంద్రపల్లి హరిణి (18) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు మృతురాలి తల్లి రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తొలుత Cr.No.155/2026 U/s 194 BNSS కింద కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించగా, మెడకు వైర్ వంటి వస్తువుతో బిగించి హత్య చేసినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దీంతో కేసును U/s 103(1) BNS కింద హత్య కేసుగా మార్చారు.దర్యాప్తులో మృతురాలు హరిణి, నిందితుడు దేవరకొండ పవన్ కుమార్ (22), గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నట్లు, వివాహం చేసుకోవాలని భావించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అయితే ఇరువురి కుటుంబాల మధ్య ఏర్పడిన వివాదాల నేపథ్యంలో హరిణి పవన్ కుమార్‌ను వివాహం చేసుకోవడానికి నిరాకరించినట్లు, ఈ కారణంతోనే నిందితుడు హరిణిని హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది.హత్య అనంతరం నిందితుడు పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో నిందితుడు ఒంటిగూడిసె రోడ్‌లోని సీతారామ ప్రాజెక్టు కాలువ సమీపంలో దాచిపెట్టిన TS-28-G-9583 నంబర్ గల గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని తీసుకుని దూర ప్రాంతానికి వెళ్లి ర్యాపిడోలో పని చేసుకుంటూ జీవించేందుకు ప్రయత్నిస్తున్నాడన్న నమ్మదగిన సమాచారం పోలీసులకు అందింది.సమాచారం మేరకు జూలూరుపాడు సీఐ, ఎస్ఐ మరియు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితుడు దేవరకొండ పవన్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులు:- TS-28-G-9583 నంబర్ గల గ్లామర్ బైక్- రెండు మొబైల్ ఫోన్లు — ఒకటి మృతురాలి ఫోన్, మరొకటి నిందితుడి ఫోన్- బైక్ గేర్ వైర్- నిందితుడు ధరించిన షర్ట్ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

- **కారేపల్లిలో సేవాలాల్ విజ్ఞాన కేంద్రం, 50 పడకల ఆసుపత్రి నిర్మించాలి**
- **అక్టోబర్ 10, 11న జరిగే గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి**
- **తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**



**కారేపల్లి, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. కారేపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన తెలంగాణ గిరిజన సంఘం మండల మహాసభకు అజ్మీరా శోభన్ నాయక్ అధ్యక్షత వహించారు. మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం హాజరై మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి జరగాలంటే తండాల్లో మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. కారేపల్లి మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి గిరిజన తండాల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రిని నిర్మించాలని, గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే కారేపల్లి మండల కేంద్రంలో ఎకరం భూమిని కేటాయించి సేవాలాల్ విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.పోడు సాగు చేస్తున్న గిరిజన రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని, చదువుకున్న గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మహాసభ తీర్మానించింది. విద్య, వైద్య రంగాలకు తగిన స్థాయిలో నిధులు కేటాయించి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 10, 11 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్నందున గిరిజనులు, సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు.ఈ మహాసభలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జామారావు, సిఐటియు మండల కన్వీనర్, కే నరేంద్ర సంఘ నాయకులు బానోతు బన్సీలాల్, మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ నాయక్, వాంకుడోత్ రాందాస్ నాయక్, భూక్య రమేష్, తోపియా నాయక్, మాలోతు బాలునాయక్, వానతో శ్రీనివాస్ నాయక్, ధరావత్ వినోద్ నాయక్,మాలోతు బాలు బానోత్ శ్రీను భూక్య రాంబాబు వాంకుడు రాందాస్ నాయక్ ధరావత్ రవికుమార్ బానోత్ వెంకటేశ్వర్లు అజ్మీర రామదాసు ధరావత్ వినోద్ కుమార్ మాలోత్ శ్రీను భూక్య రమేష్ అజ్మీర శ్రీను వాంకడోత్ బాబురావు రవి నాయక్ వాంకడోత్ ధడ సింగ్ నునావత్ వెంకన్న కిషన్ భూక్య రాజేష్ బానోత్ రాజేష్ బానోత్ బాల తదితరులు పాల్గొన్నారు.

# విలువైన ఖనిజం లూటీ

- అక్రమ మైనింగ్ పై చర్యలేవి....?
- సిపిఐ నేత బాగం
- అక్రమ మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన సిపిఐ బృందం





**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** జిల్లాలో విలువైన బెరైటీస్ ఖనిజాన్ని కొందరు అక్రమార్కులు అక్రమంగా తరలిస్తున్నారని సిపిఐ జాతీయ –సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. ఎటువంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు జరుపుతుంటే మైనింగ్ అధికారులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని వెలుగుమట్ల అర్బన్ పార్కు ప్రాంతంలో అక్రమ మైనింగ్ చేస్తున్న ప్రాంతాలను గురువారం సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ –ఖనిజ తవ్వకాలకు సంబంధించి ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని, ఖనిజ తరలింపుకు ప్రభుత్వానికి పన్ను చెల్లించాలని –ఇవేవి లేకుండానే ఖనిజాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారని హేమంతరావు తెలిపారు. గతంలో కూడా సిపిఐ అక్రమ మైనింగ్కు వ్యతిరేకంగా పోరాడిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పట్టపగలు బెరైటీస్ ఖనిజాన్ని వెలికితీసి లారీలు, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుంటే అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదని దీనితో అక్రమ మైనింగ్ మరింతగా పెరుగుతుందన్నారు. అక్రమ మైనింగ్కు రాజకీయ అండదండలు ఉన్నాయన్న ప్రచారం సాగుతుందన్నారు. అక్రమ మైనింగ్ ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్ను నిలుపుదల చేయకపోతే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున –ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, –రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, కూచిపూడి రవి, మేకల శ్రీనివాసరావు, జిల్లా నాయకులు తాటి నిర్మల, వరదా నర్సింహారావు, చింతల రమేష్, మునిగే కోటేశ్వరరావు, మదుపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం కుట్రల వలనే బిజెపి గెలుపు

- జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాల్సిందే
- నిర్వీర్యమవుతున్న రాజ్యాంగ వ్యవస్థలు
- సిపిఐ నేత బాగం
- కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఆందోళన







**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఎన్నికల సంఘం కుట్రలు, కుతంత్రాల కారణంగానే 2024లో బిజెపి అధికారంలోకి వచ్చిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. భారత ఎన్నికల సంఘం బిజెపి అనుబంధ సంస్థగా మారిందని –ఆయన తెలిపారు. ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేషకుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ప్రధాని మోడీ, హోంశాఖ మంత్రి –అమిత్షా పై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని నినదించారు. ఆందోళనను ఉద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ మోడీ పాలనలో రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయని ఇప్పటికే సిబి, సిబిఐ, ఈడి లాంటి సంస్థలను రాజకీయ అవసరాలకు –వినియోగించుకుంటున్న బిజెపి ఎన్నికల సంఘాన్ని సైతం తన గెలుపు కోసం వాడుకుంటుందన్నారు. ఒక పక్క సమగ్ర సవరణ పేరుతో అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని, తొలగింపులో రాజకీయ వివక్ష పాటించి బిజెపియేతర పార్టీల ఓట్లను తొలగించారని అందుకే బిజెపి గెలిచిందని హేమంతరావు తెలిపారు. మరణించిన వారి, రెండు చోట్ల ఓట్లు ఉన్న వారి ఓట్లను –తొలగిస్తే తమకు అభ్యంతరం లేదని కానీ అర్హులైన వారి ఓట్లను రక రకాల కారణాలతో తొలగిస్తున్నారన్నారు. బిజెపి అనుసరిస్తున్న విధానాలు ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం తెచ్చిపెడుతుందన్నారు. బిజెపి మొత్తంగా భారతరాజ్యాంగాన్ని మార్చివేసి తన అనుకూల రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని హేమంతరావు తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్ షాలకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదన్నారు. కార్పొరేట్ శక్తులు దేశ సంపదను దోచుకుంటున్నాయని అటువంటి శక్తులను కాపాడేందుకు మాత్రమే మోడీ పని చేస్తున్నారన్నారు. ఎన్నికల సంఘం సహకారంతో గెలుపొందిన మోడీకి పాలించే అర్హత లేదని హేమంతరావు తెలిపారు. జ్ఞానేష్కుమార్ రాజీనామా చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. జ్ఞానేష్కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, –సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, దొండపాటి –రమేష్, తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, రవి, మేకల శ్రీనివాసరావు, సాంబశివరెడ్డి, ఆనందరావు పాల్గొన్నారు.

# పోషణ మాసం వారోత్సవాల్లో సామూహిక శ్రీమంతాలు





**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ద్వారకానగర్ , ఖురహాన్పురం సెక్టార్లలో పోషణ మాసం వారోత్సవాల్లో భాగంగా 20 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు , అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ భద్రమ్మ , మాజీ కార్పొరేటర్లు శీలంశెట్టి వీరభద్రం , రాపర్తి శరత్ హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు గర్భిణీలు , బాలింతలు , చిన్నారులు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు . అనంతరం గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా గాజులు , చీర , సారె అందించి ఆశీర్వదించారు . సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు ఖమ్మంలో పోషణ మాసం వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు . ఇందులో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ గర్భిణీలు , బాలింతలు , చిన్నారులకు అవసరమైన పోషకాహారం , టీకాలు , మందులు , ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు . పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు చిన్నారుల్లో అంగవైకల్యాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని వారు పేర్కొన్నారు .

# చిత్త శుద్ధితో పని చేయాలి



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** జిల్లాలోని లాబ్ టెక్నీషియన్ ల అందరికి రివ్యూ మీటింగ్ పాత జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్ నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రకారం నెల నెలా వారు చేసిన పరీక్షలను పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా డెంగీ కి సంబంధించిన వివరాలను పరిశీలించడం జరిగింది. నెలవారి నివేదికలను తీసుకొని వారికి కావలసిన డెంగీ రాపిడ్ కిట్స్ ,మలేరియా రాపిడ్ కిట్స్, స్టెయినింగ్ కెమికల్స్ మరియు మైక్రోస్లిడ్ లను సప్లై చేయడం జరిగింది. ఈ సందర్భంగా లాబ్ పరీక్షలను సమర్ధవంతంగా చేయమని వారి వివరాలను కరెక్ట్ గా నమోదు చేయవలసినది గా చెప్పడం జరిగింది. ఇంచార్జి అసిస్టెంట్ మలేరియా అధికారి వేణుగోపాల్, ఖమ్మం జిల్లా లాబ్ టెక్నీషియన్ అందరూ పాల్గొనడం జరిగింది.

# మేరమ్మ దేవాలయం కు మంత్రి రూ.3 లక్షలు విరాళం



**ఖమ్మం, నేలకొండపల్లి, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** మండలం లోని మంగాపురం తండా లో నూతనంగా నిర్మించనున్న సేవలాల్, మరియు మేరమ్మ యాడి దేవాలయం కు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.3 లక్షల విరాళం ను అందించారు. గురువారం తన క్యాంపు కార్యాలయం లో స్థానిక సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి, చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధా కృష్ణమూర్తి లకు చెక్కు అందించారు. ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం టూ టౌన్,ఖమ్మం అర్బన్, ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లుగా బాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్లు



**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఖమ్మం అర్బన్, ఖమ్మం ట్రాఫిక్, ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లకు (ఎస్ హెచ్ ఓ )స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన ఇన్స్పెక్టర్లు జె. రామ కృష్ణ, యం. నాగరాజు,కె.శివప్రసాద్బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యాన కేటీఆర్ ను కలిసిన ఉన్నీకృష్ణన్ నంబూద్రి తదితర ప్రముఖులు





**ఖమ్మం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** కలాడి శ్రీ ఆదిశంకరాచార్య మఠొమ్ ఆధ్వర్యాన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ సమీపాన ఉన్న బైసన్ పోలో మైదానంలో డిసెంబర్ 12వతేదీ శనివారం "అద్వైత సంగమం" జరుగుతుంది.ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యాన శ్రీ ఆదిశంకరాచార్య మఠొమ్ ఛైర్మన్ రితీష్ రాజ్, ఉన్నీకృష్ణన్ నంబూద్రి, సందీప్ నల్లూరి, కూసం శ్రీనివాస్,దుర్గారాజు తదితరులు గురువారం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావును కలిసి ఆహ్వానించారు.అద్వైత సంగమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని,ఆ రోజు ఉదయం గణపతి హోమంతో మొదలై శంకర–శాస్త్రపూజ,భజన,కోటి కుంకుమార్చన,అతిధితులకు సన్మానం, సాయంత్రం మంగళహారతితో కార్యక్రమం ముగుస్తుందని నంబూద్రి తెలిపారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు : జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- విద్య, వసతి, భోజనం, మౌళిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- వార్డెన్ హాస్టల్‌లో ఉంటే 90 శాతం సమస్యలు పరిష్కారం
- హాస్టళ్లలో విద్యార్థులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తే కఠిన చర్యలు
- పాము, ఎలుక కాట్లు, ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలి
- నెలకోసారి స్థానిక సంస్థల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలి
- కాంపౌండ్ వాల్ లేని హాస్టళ్లు ప్రతిపాదనలు సమర్పించాలి
- విద్యార్థుల ఆరోగ్యం, మానసిక స్థితిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి
- గురుకుల పాఠశాల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** సిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం సహించబోమని, విద్య, వసతి, భోజనం, ఇతర మౌళిక వసతుల విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులతో విద్యా సంస్థల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజనం, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం అత్యంత సున్నితంగా వ్యవహరిస్తోందని కలెక్టర్ తెలిపారు. చిన్న పాటి ఘటనలను సైతం ఉన్నత స్థాయిలో పరిశీలిస్తున్నారని, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేక విభాగం రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు.

**వార్డెన్ హాస్టల్‌లో ఉంటే 90 శాతం సమస్యలు పరిష్కారం**

సీనియర్ అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శిస్తున్నప్పటికీ, సంబంధిత హాస్టల్ వార్డెన్లు స్థానికంగా ఉంటూ నిరంతరం పర్యవేక్షించడం అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. వార్డెన్ హాస్టల్‌లోనే ఉండేలా చర్యలు తీసుకుంటే 90 శాతం సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. వచ్చే వారం నుంచి తాను రెసిడెన్షియల్ విద్యా సంస్థలను అర్ధరాత్రి, తెల్లవారుజామున వంటి అనూహ్య సమయాల్లో ఆకస్మికంగా తనిఖీ చేస్తానని తెలిపారు. ఆ సమయంలో హాస్టల్ వార్డెన్ విధుల్లో లేకపోతే వెంటనే సస్పెన్షన్‌కు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**విద్యార్థులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తే కఠిన చర్యలు**

వంట సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ఇతర సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకపోతే వారిని తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవచ్చని, పని చేయని సిబ్బందికి ఎలాంటి సిఫార్సులు చెల్లవని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయించాలని అన్నారు. విద్యార్థులతో హాస్టల్ శుభ్రం చేయించడం వంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.

**నెలకోసారి ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్, పొదలు, పిచ్చి మొక్కలు పూర్తిగా తొలగించాలి**

ప్రతి నెల ఒకసారి స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు లేదా మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు అధికారులు ముందుగానే షెడ్యూల్ రూపొందించాలని, నిర్ణయించిన తేదీన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరగకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో హాస్టల్ పరిసరాల్లోని పొదలను పూర్తిగా తొలగించి, అనవసరమైన పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. రోజువారీ పారిశుద్ధ్య పనులను మాత్రం హాస్టల్‌లోని పారిశుద్ధ్య సిబ్బందే నిర్వహించాలని స్పష్టం చేశారు.

**ఫుడ్ పాయిజనింగ్‌కు మూడు కారణాలను పూర్తిగా నివారించాలి**

ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు ప్రధానంగా నాణ్యత లేని ముడి సరుకులు, వంట ప్రదేశం, పాత్రలు పరిశుభ్రంగా లేకపోవడం, ఉద్దేశపూర్వకంగా కలుషితం చేయడం వంటి కారణాలు ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ మూడు అంశాలపై పూర్తి నియంత్రణ సాధించవచ్చని అన్నారు. స్టోర్ ఇన్‌చార్జిలు సరుకులను స్వీకరించే ముందు వాటి నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే సరుకులను తిరస్కరించాలని సూచించారు. వంట సిబ్బందికి ఆహారం కలుషితం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇవ్వాలని, వంటశాల, పాత్రలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు.

**పాము, ఎలుక కాట్లకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి**

హాస్టళ్లలో విద్యార్థులకు పాము కాటు, ఎలుక కాటు వంటి ఘటనలు జరగడం ఏమాత్రం సహించరానివని కలెక్టర్ అన్నారు. ఎలుకలు, పాములకు సంబంధించిన సమస్యలు ఉన్న చోట ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిధులు అవసరమైతే ప్రతిపాదనలు సమర్పించాలని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. విద్యార్థులకు పాము లేదా ఎలుక కాటు ఘటనలు జరగకుండా అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

**కాంపౌండ్ వాల్ లేని హాస్టళ్లకు ఉపాధి హామీ పనుల క్రింద ప్రతిపాదనలు**

కాంపౌండ్ వాల్ లేని హాస్టళ్ల వివరాలను సంబంధిత శాఖాధిపతులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. శాఖల నుంచి ప్రతిపాదనలు సమర్పిస్తే ఉపాధి హామీ పనుల క్రింద ప్రభుత్వ సంస్థల కేటగిరీలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.వర్షాకాలంలో గోడలను తాకినప్పుడు విద్యుత్ షాక్‌కు గురయ్యే పరిస్థితులు ఉన్న భవనాల వివరాలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సాంకేతిక సవరణలు చేపట్టాలని ఆదేశించారు.

**పెండింగ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి**

అన్ని విద్యాసంస్థల్లోని, హాస్టళ్లలో స్లాబ్ ప్లాస్టరింగ్, తదితర పెండింగ్ పనుల వివరాలను సమర్పించాలని, వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**లైంగిక వేధింపులపై జీరో టాలరెన్స్.. క్రిమినల్ కేసులు నమోదు**

రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులకు సంబంధించిన ఏ ఘటన జరిగినా జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన సందర్భాల్లో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎలాంటి ఘటననూ దాచిపెట్టే ప్రయత్నం చేయవద్దని, సమస్య ఉన్న వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థులతో అధికారులు, వార్డెన్లు క్రమం తప్పకుండా మాట్లాడాలని, వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. హాస్టళ్లలో స్పష్టమైన విజిలెన్స్ వ్యవస్థ ఉండాలని తెలిపారు.

**విద్యార్థుల ఆరోగ్యం, మానసిక స్థితిపై నిరంతర పర్యవేక్షణ**

విద్యార్థుల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ విద్యార్థికైనా జ్వరం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే ఏఎన్ఎం వెంటనే స్పందించి వైద్య సేవలు అందించాలని, జ్వరం తగ్గకపోతే మెరుగైన వైద్యం కోసం అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని సూచించారు.ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులను గుర్తించి అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని, విద్యార్థులతో నిరంతరం మాట్లాడి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అప్రమత్తంగా ఉంటే అనవసర ఘటనలను పూర్తిగా నివారించవచ్చని అన్నారు.

**డైట్, కాస్మోటిక్, అద్దె, విద్యుత్, సిబ్బంది జీతాల పెండింగ్ వివరాలు సమర్పించాలి**

డైట్ చార్జీలు, పెండింగ్ బిల్లులను ప్రభుత్వం నుంచి త్వరలోనే క్లియర్ చేయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు, అద్దె చార్జీలు, విద్యుత్ బిల్లులు, ఏజెన్సీల వారీగా సిబ్బంది జీతాలు, తదితర అంశాల్లో ఎంత మొత్తం పెండింగ్‌లో ఉంది, సంబంధిత టోకెన్ నంబర్లతో సహా పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ వివరాల ఆధారంగా ప్రభుత్వంతో సంప్రదించి నిధులు త్వరగా విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.99 రోజుల పాటు అత్యంత సమర్థవంతంగా పనిచేసి ఒక్కరోజు నిర్లక్ష్యం చేసినా అనుకోని ఘటనలు జరిగే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి రోజు, ప్రతి సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

**యూనిఫాం సరఫరా, పెండింగ్ వివరాలు సమర్పించాలి**

ప్రతి రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యార్థులకు అందించాల్సిన స్కూల్ యూనిఫాంలు ఎంతమేరకు సరఫరా అయ్యాయి, ఇంకా ఎంతమేర పెండింగ్‌లో ఉన్నాయి అనే పూర్తి వివరాలను సంస్థల వారీగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మంజూరైన టాయిలెట్ నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశం లో జిల్లా ఎస్సి, బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ముజాహిద్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, ఆర్ సీవో లు, హాస్టల్ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్ నగర్ వైకుంఠ దామం నీటి మోటార్ కు సర్వీస్ వైర్ వితరణ

- బాలు చారిటబుల్ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలిపిన పలువురు





**ఖమ్మం, సెప్టెంబర్ 18, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ హిందూ స్మశాన వాటిక ప్రకాష్ నగర్ చిన్న మున్నేరు వైకుంఠ దామంలో ఉన్న మోటార్ కు గురువారం 100 మీటర్ల సర్వీస్ వైర్ వితరణ చేసి నీటిమోటార్ ను పునరుద్ధరణ చేసినందుకు బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు కు స్థానిక ప్రజలు,మాజీ కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న అభినందనలు తెలియజేశారు.ఇటీవల వైకుంఠ దామం కు అంత్యక్రియలకు వచ్చే బంధువులు మోటార్ రిపేర్ కు రావడంతో, నీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.దింతో అక్కడి ప్రజలు మోటార్ రిపేర్ సమస్యను బాలు ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు కు వివరించగా,తన సొంత ఖర్చుతో మోటార్ మరమ్మతు పూర్తి చేసి నీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు.నీటి సౌకర్యం అందుబాటులోకి వచ్చిన రెండు రోజుల్లోనే, సర్వీస్ వైర్ పూర్తిగా డ్యామేజ్ అయ్యింది. నీటి సౌకర్యం మళ్ళీ నిలిచిపోయింది.స్థానిక మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జెల లక్ష్మి వెంకన్న సూచన మేరకు,ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లీ బాలు మరోసారి తన సొంత ఖర్చులతో 100 మీటర్ల సర్వీస్ వైర్ బండిల్ కొనుగోలు చేసి నీటిమోటార్ కు శాశ్వత పరిష్కారం చూపి,నీటి సౌకర్యాన్ని గురువారం అందుబాటులోకి తెచ్చారు.వైకుంఠ దామం కు వచ్చే ప్రజలకు ఉపయోగపడే పని చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ,స్థానిక ప్రజలు,మాజీ కార్పొరేటర్గజ్జెల లక్ష్మి వెంకన్నలు బాలుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అంకాల వీరభద్రం,గుండెపోగు చిరంజీవి,ట్రస్ట్ సభ్యురాలు చెరుకుపల్లి ప్రవళిక,పి.వేణు,కె.సైదులు,గురవయ్య,కె.కాశయ్య,గట్టికొండ చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# స్వచ్ఛతే సేవకు బోనకల్‌లో ఘనంగా మెగా శ్రమదానం

- ఒక రోజు.. ఒక గంట.. అందరం కలిసి" నినాదంతో పారిశుధ్యంపై అవగాహన





**బోనకల్, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" నినాదంతో నిర్వహించిన మెగా శ్రమదానం కార్యక్రమం బోనకల్ మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బోనకల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొని గ్రామంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన ప్రాంతాలు, రహదారుల వెంట, మురుగు కాలువల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు.కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ, పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరితో పాటు పంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ.. స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి నిత్య బాధ్యతగా భావించాలని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ తరఫున నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలతో పాటు వీధులు, ప్రధాన రహదారులు, కాలువల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని కోరారు."మన గ్రామం–మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా, తడి–పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాలని సర్పంచ్ సూచించారు. స్వచ్ఛమైన వాతావరణం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా గ్రామానికి పరిశుభ్రమైన రూపాన్ని తీసుకురావచ్చని పేర్కొన్నారు.మెగా శ్రమదానం కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు స్వయంగా పారిశుధ్య పనుల్లో పాల్గొనడం స్థానికులను ఆకట్టుకుంది. గ్రామాభివృద్ధిలో పారిశుధ్యం కీలకమైన అంశమని, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.బోనకల్ గ్రామాన్ని పరిశుభ్రతలో ఆదర్శంగా నిలిపేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# భూక్య రాములు దశదిన కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ బానోతు కొండ

- కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బానోతు కొండ





**బోనకల్, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** మండల పరిధిలోని భూక్య రాములు మృతి చెందగా, ఆయన దశదిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బానోతు కొండ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ బానోతు కొండ మాట్లాడుతూ.. భూక్య రాములు మృతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి కూడా తీరని లోటని అన్నారు. రాములు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆప్తుడిని కోల్పోయిన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.రాములు కుటుంబానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని, ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించవచ్చని బానోతు కొండ తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి దుఃఖంలో తాను కూడా భాగస్వామినని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగుల శ్రీనివాసరావు, శ్రీనివాస్ రాథోడ్, భూక్య శ్రీను, షేక్ బాజీ, యోగి శ్రీనివాస్, భూఖ్య శ్రీను, కల్లూరు మాజీ జెడ్పిటిసి, గుగులోతు పంతు నాయక్, గుగులోతు రూప్ల, బాలాజీ, గోపి, మరియు రాములు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, స్నేహితులు, స్థానికులు తదితరులు పాల్గొని భూక్య రాములకు నివాళులర్పించారు.

# జ్ఞానేశ్‌కుమార్‌ను అరెస్టు చేయాలి : అఖిలపక్షాల నాయకుల డిమాండ్







**మేడ్చల్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని, ఎన్నికల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో తొలగించిన ఓటర్ల పేర్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి సత్యం, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి సదానందం, తెలంగాణ జన సమితి అధికార ప్రతినిధి ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల జాబితా నుంచి పెద్ద సంఖ్యలో పేర్లను తొలగించడం ప్రజల ఓటు హక్కుపై ప్రభావం చూపుతుందని ఆరోపించారు. ఓటు హక్కు ప్రతి భారతీయ పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో పాటు ఇతర ఎన్నికల కమిషనర్ల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. ఎన్నికల జాబితా సవరణకు సంబంధించి తలెత్తిన వివాదాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అర్హత ఉన్నప్పటికీ జాబితా నుంచి తొలగించబడిన ఓటర్లకు తిరిగి ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు.ఎన్నికల సంఘం నిర్ణయాలపై రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంబంధిత అంశాలపై పారదర్శకంగా వ్యవహరించాలని వారు కోరారు. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమములో ధర్మేంద్ర, సీపీఎం నుంచి అశోక్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నుంచి ప్రవీణ్, తెలంగాణ జన సమితి నుంచి లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాయిల్‌గౌడ్, హరినాథ్‌రావు, లక్ష్మి , సత్యప్రసాద్, వి.శ్రీనివాస్, మహిళా సమైక్య నాయకురాళ్లు మాధవి, ప్రమీల, మహాలక్ష్మి , నరసమ్మ, రాజేశ్వరి, జిల్లా కౌన్సిల్ సభ్యులు దశరథ్, యువజన సంఘం అధ్యక్షుడు సల్మాన్, పలువురు మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు జర్నలిస్టుల సమర శంఖం...

- టి యు డబ్ల్యూ జే - ఐ జే యు యూనియన్ పట్టణ అధ్యక్షుడు విజ్జగిరి రాజా కిరణ్.



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన భద్రత, సంక్షేమం, సామాజిక రక్షణ తదితర సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టి యు డబ్ల్యూ జే – ఐ జే యు) ఆధ్వర్యంలో నేడు భద్రాచలంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు యూనియన్ పట్టణ అధ్యక్షుడు విజ్జగిరి రాజా కిరణ్ తెలిపారు.భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి యూనియన్ సభ్యులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, వెబ్ మీడియా ప్రతినిధులు, వీడియో, ఫోటో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే – ఐ జే యు జాతీయ కార్యవర్గ సభ్యుడు బి.వి. రమణరెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు జె.వి. రత్నం తదితరులు పాల్గొననున్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పట్టణ కార్యదర్శి పాకాల శివ, కోశాధికారి బోనాల లక్ష్మీ నరసింహారావు (నాయుడు) కోరారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ విభాగం కన్వీనర్‌గా మద్ద అనిల్ కిషోర్



**కూకట్‌పల్లి, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్‌లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి నూతన పదవులను ప్రకటించారుఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం శ్రీ హేమ దుర్గా భవన్‌లో నూతనంగా నియమితులైన నాయకులకు నియామక పత్రాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అందజేశారు.కూకట్‌పల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా మద్ద అనిల్ కిషోర్ నియమితులయ్యారు. ఆయనతో పాటు జిల్లా జనరల్ సెక్రటరీలుగా వి. యాదగిరి, టి. రాజు, జిల్లా సెక్రటరీగా ఏ. రాజు, కూకట్‌పల్లి వైస్ చైర్మన్‌గా వి. బాబ్జి, కూకట్‌పల్లి ప్రెసిడెంట్‌గా బి. రవి, బాలాజీనగర్ ప్రెసిడెంట్‌గా ఎం. రవి, కేపీహెచ్‌బీ ప్రెసిడెంట్‌గా పి. శామ్యూల్, కైతలాపూర్ ప్రెసిడెంట్‌గా ఎన్. నిఖిల్, మూసాపేట్ ప్రెసిడెంట్‌గా కె. నర్సింగ్ రావు, ఫతేనగర్ ప్రెసిడెంట్‌గా సిహెచ్. నరేష్, ప్రకాష్‌నగర్ ప్రెసిడెంట్‌గా జే. చంద్రశేఖర్, ఓల్డ్ బోయినపల్లి ప్రెసిడెంట్‌గా పి. సురేష్, హస్మత్‌పేట్ ప్రెసిడెంట్‌గా ఎం.ఎస్. అరవింద్ కుమార్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా బండి రమేష్ నూతనంగా నియమితులైన నాయకులకు అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీ వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు.నూతన బాధ్యతలు స్వీకరించిన మద్ద అనిల్ కిషోర్‌ను బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి 249వ డివిజన్ మాజీ అధ్యక్షుడు మేకల రమేష్, 249వ డివిజన్ అధ్యక్షుడు కావేటి నాగార్జున, 249వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బచ్చల రవి, కృష్ణవేణి, రమాదేవితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చర్లలో మాతా శిశు వైద్య సేవలకు కొత్త ఊపు.



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** మారుమూల గిరిజన ప్రాంతమైన చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో మాతా, శిశు వైద్య సేవలు గణనీయంగా బలోపేతమయ్యాయి. గతంలో నెలకు 3–4 ప్రసవాలు మాత్రమే జరిగే ఈ ఆసుపత్రిలో ప్రస్తుతం నెలకు సుమారు 50 ప్రసవాలు జరుగుతున్నాయి. సెప్టెంబర్‌లో 46 ప్రసవాలు జరగగా, 30 సాధారణ ప్రసవాలు, 16 సిజేరియన్లు ఉన్నాయి. 8 హైరిస్క్ ప్రసూతి కేసులకు కూడా సకాలంలో వైద్యం అందించారు.చర్ల నుంచి భద్రాచలం 56 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అత్యవసర సమయంలో గోల్డెన్ అవర్స్‌లోనే స్థానికంగా వైద్యం అందడం గర్భిణులకు ఎంతో ప్రయోజనకరంగా మారింది. హైరిస్క్ కేసుల రిఫరల్స్ తగ్గడంతోపాటు తల్లి, శిశువులకు మెరుగైన వైద్య భరోసా లభిస్తోంది.చర్ల సి హెచ్ సిలో టిఫా , ఏ ఎన్ సి స్కానింగ్ సేవలు అందుబాటులోకి రావడంతో పాటు గైనకాలజిస్ట్, పీడియాట్రిషియన్, అనస్థీషియాలజిస్ట్ సేవలు కొనసాగుతున్నాయి. కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి, డి సి హెచ్ ఎస్ డా. జి. రవి బాబు పర్యవేక్షణ, సి హెచ్ సి సూపరింటెండెంట్ డా. సాయి వర్ధన్ ఆధ్వర్యంలోని వైద్య, నర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషితో సేవలు విస్తరించాయి.ఇటీవల 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే డా. తెల్లం వెంకటరావు ద్వారా చర్ల ఆసుపత్రి సేవలను తెలుసుకుని సిబ్బందిని అభినందించారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా గోపన్ని భీమయ్య



**కేశంపేట, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కేశంపేట మండల అధ్యక్షుడిగా గోపన్ని భీమయ్యను నియమించారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు భీమయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా భీమయ్య మాట్లాడుతూ.. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని చెప్పారు. మండలంలోని ఎస్సీ వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎస్సీ సెల్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తానన్నారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలకు భీమయ్య ధన్యవాదాలు తెలిపారు.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో గుర్రంపోడులో సైబర్ సెక్యూరిటీ అవగాహన ఫ్లాష్ వాక్ కార్యక్రమం



**గుర్రంపోడు, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన నెల అక్టోబర్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం గుర్రంపోడు మండల కేంద్రంలో కొండమల్లేపల్లి సీ.ఐ నవీన్ కుమార్,గుర్రంపోడు ఎస్సై వెంకన్న ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన ఫ్లాష్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీ.ఐ మరియు ఎస్సైలు మాట్లాడుతూ.. ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే డిజిటల్ అరెస్ట్,యూపీఐ,ఓటీపీ మరియు జాబ్ ఆఫర్స్ తదితర నేరాలను గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండలంలోని ప్రజాప్రతినిధులు నాయకులు యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు

- 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



**అశ్వాపురం, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నేత్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు ఆర్ బి ఎస్ కే టీం ఆధ్వర్యంలో అశ్వాపురం మండలంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు అశ్వాపురం మండలంలోని తుమ్మల చెరువు, వెంకటాపురం, ఎలకలగూడెం ప్రాంతాల్లోని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రత్యేక నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో చదువుతున్న సుమారు 200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల కంటి చూపు, కంటి సంబంధిత సమస్యలను వైద్య సిబ్బంది పరిశీలించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. కంటి చూపు సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి తదుపరి వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టారు. గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు సైతం నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. విద్యార్థుల్లో కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా భవిష్యత్లో ఎదురయ్యే ఇబ్బందులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ నేత్ర వైద్య శిబిరంలో ఆర్ బి ఎస్ కె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్ సాయి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ జి. సంజీవరావు, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ ప్రశాంత్, ఏఎన్ఎంలు శ్రావణి, ప్రకాష్ తదితరులు పాల్గొని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

# పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

- వెటర్నరీ డాక్టర్ ప్రవీణ్
- అస్వస్థతకు గురైన ఆవుకు తక్షణ వైద్యం



**షాబాద్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ పశుసంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవల్లో భాగంగా రైతులకు అండగా నిలిచారు గ్రామానికి చెందిన పశుపోషకుడు తన ఆవు అస్వస్థతకు గురైందని సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన డాక్టర్ ప్రవీణ్ పశువు వద్దకు చేరుకుని పరిశీలించారు ఆవు ఆరోగ్య పరిస్థితిని క్షుణ్ణంగా పరీక్షించిన పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ అవసరమైన అత్యవసర మందులు మరియు ఇంజెక్షన్లు ఇచ్చి తక్షణ వైద్య చికిత్స అందించారు పశువు త్వరగా కోలుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్య యాజమాన్య పద్ధతులను పశుపోషకునికి సమగ్రంగా వివరించారు సీజనల్ వ్యాధులు వ్యాపించే సమయంలో పశువుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు పాడి పశువులకు సకాలంలో టీకాలు వేయించడం మంచినీరు పౌష్టికాహారంతో పాటు పశుగ్రాసం అందించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# రావూట్ల అటవీ ప్రాంతంలో భారీగా టేకు దుంగలు స్వాధీనం



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** రావూట్ల అటవీ ప్రాంతంలో అధికారులు జరిపిన నిఘా గస్తీలో భారీగా నరికిన టేకు దుంగలు లభ్యమయ్యాయి. రోజూవారి విధుల్లో భాగంగా ఫారెస్ట్ సెక్షన్ సిబ్బంది బీటు కంపార్టుమెంట్ నంబరు 394 లో తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక చోట సుమారు 37 టేకు దుంగలను నరికి కుప్పగా పెట్టి ఉంచడాన్ని గుర్తించారు.అటవీ సిబ్బంది పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ, దుంగలను నరికిన నిందితులెవరూ కనిపించలేదు. దీంతో అధికారులు ఆ టేకు దుంగలను స్వాధీనం చేసుకుని, సిరికొండ రేంజ్ కార్యాలయానికి తరలించారు. అనంతరం వాటికి సంఖ్యలు వేసి, కొలతలు తీసి విలువను లెక్కించారు. స్వాధీనం చేసుకున్న 37 టేకు దుంగల విలువ సుమారు ₹68,000 వర్తిస్తుందని అటవీ అధికారులు వెల్లడించారు. ఈ అక్రమ నరికివేతకు పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు దర్యాప్తు వేగవంతం చేశామని, త్వరలోనే వారిని బంధించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే హక్కు పత్రాలు రద్దు:ఈ సందర్భంగా సిరికొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (FRO) తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పోడు పట్టాలు లేదా అటవీ హక్కు పత్రాలు పొందిన లబ్ధిదారులు తిరిగి అటవీ నరికివేత లేదా ఆక్రమణలకు పాల్పడితే, వారికి కేటాయించిన అటవీ హక్కులను పూర్తిగా రద్దు చేయడానికి ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తామని స్పష్టం చేశారు. అడవులను నరికే వారిపై, అటవీ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించే వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# స్వచ్ఛ ఆటో కార్మికుల ఉపాధిని కాపాడాలి

- ఎంపీ ఈటల రాజేందర్‌కు కార్మికుల వినతి



**మల్కాజిగిరి, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** స్వచ్ఛ ఆటో కార్మికుల జీవనోపాధిని పరిరక్షించాలని కోరుతూ సామాజిక కార్యకర్త అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కార్మికులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా చెత్త సేకరణ, తరలింపు ద్వారా స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. అయితే చెత్త సేకరణ, రవాణా బాధ్యతలను ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాల వల్ల తమ ఉపాధికి ముప్పు ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానంతో వేలాది మంది స్వచ్ఛ ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికుల సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ ఆటో కార్మికుల ఉపాధి, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.స్వచ్ఛ ఆటో కార్మికుల ఉపాధిని కాపాడి, తమకు న్యాయం చేయాలని కార్మికులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# పాఠశాల గేటు పక్కనే ట్రాన్స్‌ఫార్మర్.. భయాందోళనలో విద్యార్థులు, స్థానికులు

- ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అల్లుకుపోయిన పచ్చని తీగలు
- మెరుపులు, భారీ శబ్దాలతో ఆందోళన
- పాఠశాల భద్రతపై కాలనీవాసుల ఆవేదన
- ప్రమాదం జరగకముందే ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించాలని డిమాండ్
- పాఠశాలకు దూరంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి



**వికారాబాద్,అక్టోబర్ 01, నేటి శుభోదయ :** వికారాబాద్: బీఎస్ఎన్ఎల్ రోడ్డులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన గేటు పక్కనే ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పచ్చని తీగలు, గడ్డి అల్లుకుపోవడంతో ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ట్రాన్స్‌ఫార్మర్ నుంచి అప్పుడప్పుడు మెరుపులతో కూడిన పెద్ద శబ్దాలు వస్తుండటంతో పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, పరిసర కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన తీగలు పాఠశాల ప్రహరీ గోడ మీదుగా భవనం వైపు పాకుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో పెద్ద శబ్దాలు వినిపిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల గేటు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం వల్ల విద్యార్థుల భద్రతపై కూడా ఆందోళన నెలకొంది. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాలకు దూరంగా ఖాళీ ప్రదేశానికి లేదా పాఠశాల వెనుక వైపు ఉన్న అనువైన ప్రాంతానికి తరలించి, చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన గడ్డి, తీగలను వెంటనే తొలగించి, విద్యుత్ భద్రతా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

# ఎన్‌సీసీతో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి:కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వి. స్రవంతి

**శామీర్ పేట, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** ఎన్‌సీసీ శిక్షణతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, సేవాభావం పెంపొందుతాయని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వి. స్రవంతి పేర్కొన్నారు. జగద్గిరిగుట్టలోని టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, శామీర్‌పేట్‌లో ఎన్‌సీసీ క్యాడెట్లకు ర్యాంకుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అర్హత, ప్రతిభ, నాయకత్వ లక్షణాలను ప్రదర్శించిన క్యాడెట్లకు ఎన్‌సీసీ ర్యాంకులను ప్రదానం చేశారు. ర్యాంకులు పొందిన క్యాడెట్లు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ క్రమశిక్షణకు ప్రతీకగా నిలవాలని సూచించారు. ఎన్‌సీసీ శిక్షణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు సమాజం, దేశం



పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.ఎన్‌సీసీ కేర్‌టేకర్ ఆఫీసర్ శిల్పా రాథోడ్ మాట్లాడుతూ ర్యాంకులు పొందిన క్యాడెట్లు మరింత బాధ్యతతో వ్యవహరించి ఇతర క్యాడెట్లకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం ర్యాంకులు పొందిన క్యాడెట్లను కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమం లొ వైస్ ప్రిన్సిపాల్ డా.



వి. స్రవంతి, కంప్యూటర్ సైన్స్ డీఎల్, ఎన్‌సీసీ కేర్‌టేకర్ ఆఫీసర్ శిల్పా రాథోడ్, అధ్యాపక సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ వద్ద బస్సులు ఆపేదెప్పుడు?.

- **ప్రయాణికులు, మహిళా ఉద్యోగుల అవస్థలు.**

**ఏన్కూర్, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సులు ఆగకపోవడంతో ప్రయాణికులు, మహిళా ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కార్యాలయాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల తదితరాలు సమీపంలోనే ఉన్నప్పటికీ బస్టాండ్ వద్ద అన్ని డిపోల బస్సులు నిలవకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.బస్సు ఎక్కేందుకు ప్రయాణికులు సుమారు కిలోమీటరు దూరంలోని ప్రధాన బస్సు కేంద్రానికి నడిచి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, వృద్ధులు, విద్యార్థులు బస్సుల కోసం అంతదూరం నడవాల్సి రావడం ఇబ్బందికరంగా మారింది. గతంలో కొన్నాళ్లు బస్టాండ్ వద్ద కొన్ని బస్సులు నిలిచేవని, ప్రస్తుతం పూర్తిగా ఆపడం మానేశారని ప్రయాణికులు చెబుతున్నారు.ప్రజల రాకపోకలకు అనువుగా ఉన్న ప్రధాన



ప్రాంతంలో బస్టాండ్ ఏర్పాటు చేసినప్పటికీ బస్సులు ఆగకపోవడంతో దాని ప్రయోజనం ఏమిటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ఇరువైపుల నుంచి వచ్చిపోయే అన్ని డిపోల ఆర్టీసీ బస్సులు బస్టాండ్ వద్ద నిలిచేలా ఆర్టీసీ యాజమాన్యం, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బండ చెరువులో డ్రోన్‌తో దోమల నివారణ మందుల పిచికారీ

**నేరేడ్ మెట్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** మల్కాజిగిరి జోన్ పరిధిలో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మౌలాలి సర్కిల్ పరిధిలోని బండ చెరువులో దోమల లార్వా నియంత్రణలో భాగంగా గురువారం డ్రోన్ ద్వారా మందుల పిచికారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.బండ చెరువులో దోమల లార్వా ఉనికిని గుర్తించేందుకు సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. లార్వా వృద్ధికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ నియంత్రణ చర్యలు చేపట్టారు. అనంతరం డ్రోన్ ద్వారా చెరువు విస్తీర్ణంలో దోమల నివారణ మందును పిచికారీ చేశారు. పెద్ద విస్తీర్ణంలో తక్కువ సమయంలో మందులు పిచికారీ చేసేందుకు డ్రోన్ సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కమిష



నర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దోమల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చెరువులు, నాలాలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో లార్వా వృద్ధిని ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మల్కాజిగిరి జోన్ పరిధిలో దోమల నియంత్రణ చర్యలను మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు.ప్రజలు కూడా తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,



దోమల నియంత్రణకు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని అధికారులు సూచించారు .ఈ కార్యక్రమంలో ఎస్ ఈ లక్ష్మణ్, సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవ్‌రెడ్డి, సూపర్‌వైజర్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా ఉచిత వైద్య శిబిరం..

- **ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం - బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి**

**గడ్డి అన్నారం, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు దాసరి జయప్రకాష్ ఆధ్వర్యంలో, శ్రీకార హాస్పిటల్ వారి సహకారంతో వివేకానంద నగర్ బస్ స్టాప్ వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డిఅన్నారం డివిజన్ బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పాల్గొని వైద్య శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ ద్వారా ప్రజలకు వివిధ సేవా కార్యక్రమాలు అందించడం సంతోషకరమని అన్నారు.ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య పరీక్షలు, ఆరోగ్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు ఎద్దు మోహన్, బీజేపీ సీనియర్ నాయకులు నందికొండ గీతారెడ్డి, మురళీ,





బాబు చౌదరి, సిరి, సతీష్, రూప్ లాల్, రత్నం, షేక్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు

**మంథని, అక్టోబర్ -01, నేటి శుభోదయ :** మంథని మండలం ఖానాపూర్ గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్స్ ను గురువారం పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య, ఏఏపీసీ చైర్మన్ నర్ర సుకన్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. వేణుసాగర్ పాల్గొని విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలిచే ఇటువంటి కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఉచిత యూనిఫాంల పంపిణీతో విద్యార్థుల్లో ఆనందం వ్యక్తమైంది.



# జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో షామీర్‌పేట్ విద్యార్థుల ప్రతిభ

**శామీర్‌పేట్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా అండర్–14, అండర్–17 బాలుర, బాలికల ఖోఖో ఎంపిక పోటీల్లో షామీర్‌పేట్ అమీనా ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఎస్ బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.అమీర్‌పేట్ జోన్ తరఫున పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించి పాఠశాల కీర్తిని చాటారు. అండర్–17 విభాగంలో వల్లభ, అవినాష్, శంకర్, నిఖిల్, మధు, శ్రీకాంత్ పట్టుదలతో ఆడి రాణించారు. అండర్–14 విభాగంలో మణికంఠ, శివరాంగి పవన్, మహేష్ చక్రవర్తి అత్యుత్తమ ఆటతీరుతో ఆకట్టుకున్నారు.విద్యార్థులకు శిక్షణనిచ్చి జిల్లా స్థాయి పోటీలకు సిద్ధం చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, ఎస్.డి. సాయికుమార్, పీఈటీ సాయిబాబులను పాఠశాల ప్రిన్సిపాల్ ఎ.కృష్ణ, ఏటీపీ డాక్టర్ శేఖర్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

**ఏన్కూర్, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** ఏన్కూరు మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామ పంచాయతీ లో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జిపిఓ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ భూక్యా నర్సి లాలు నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, సులభంగా అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోంద ని అధికారులు తెలిపారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు

**మహేశ్వరం, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ కుమారుడైన బక్కని రవి మాదిగ పుట్టినరోజు వేడుకలను ఆవుల శివాజీ ఫంక్షన్ హాల్ లో చాలా ఘనంగా అంగరంగ వైభవంగా జరుపుకోవాలని జరిగింది. ఈ వేడుకకు రెండు మూడు వందల మంది ప్రజలు హాజరవ్వడం జరిగింది. నిండు నూరేండ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, మునిగపాటి నవీన్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గాదే థామస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ యాదవ్, మల్లేష్ యాదవ్, రవీందర్, బక్కని అశోక్, అంజయ్య రామస్వామి, బడుసు ప్రవీణ్, బబ్లు, దుబాయ్ చంద్ర సర్పంచ్ సెల్వ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది,





# ఓబీసీ సింహగర్జన సన్నాహక సమావేశం విజయవంతం కావాలి: రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి





**మహేశ్వరం , అక్టోబర్01, నేటి శుభోదయ :** రాష్ట్రంలో బీసీల హక్కుల సాధన, రాజకీయ ప్రాధాన్యం మరియు సంక్షేమమే ధ్యేయంగా ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ఓబీసీ సింహగర్జన కార్యక్రమ సన్నాహక సమావేశం రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ లోని గొల్లపల్లి రోడ్డులో నిర్వహించడం జరిగింది. టీపీసీసీ ఓబీసీ ఛైర్మన్, షాద్‌నగర్ శాసన సభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్. ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ సలహాదారులు శ్రీ వి. హనుమంత్ రావు. ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సన్నాహక సమావేశంలో రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నర్సింహారెడి ప్రత్యేకంగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీసీల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, వారి హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 4న తలపెట్టిన 'ఓబీసీ సింహగర్జన' సభను చారిత్రాత్మక విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా నుండి ఓబీసీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా, వారికి తగిన రాజకీయ మరియు సామాజిక అవకాశాలు దక్కేలా ఈ గర్జన వేదికగా గట్టి సందేశం ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మాజీ డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, చైర్మన్ అజయ్, వైస్ చైర్మన్ బంగారి బాబు, నియోజకవర్గ ఇంచార్జీలు భీం భరత్, జగదీశ్వర్ గౌడ్, ముద్దగౌని వేణు గౌడ్, ఓబీసీ కన్వీనర్లు డా.ధనలక్ష్మి , డా.వెంకటేష్ పీసీసీ మెంబెర్స్ అయిల్ల శ్రీనివాస్ గౌడ్, కొత్తకూర్మ శివ కుమార్, నాయకులు, ఓబీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి నాగారం హై స్కూల్ లో - ఉచిత వైద్య శిబిరం





**మహేశ్వరం, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో హై స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు.. లో భాగంగా.. నిరుపేదలకు వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో... బిపి, షుగర్ బ్లడ్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఉచితంగా మందులు ఇవ్వాలనే ఉద్దేశంతో ముందుకు కొనసాగుతున్నట్లుగా తెలియజేశారు... ప్రాజెక్ట్ హీల్ – హైదరాబాద్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ అతిథులు మరియు భాగస్వాములకు హృదయపూర్వక స్వాగతం.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు:రేష్మి ఆయేషా – హెడ్ – సిఎస్ఆర్ , ఆస్టర్ డిఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ అనీషా గోస్వామి – లీడ్ – సిఎస్ఆర్ హైదరాబాద్, యాష్ టెక్నాలజీస్ దాదా సర్గార్ – లీడ్ – ఇండియా సిఎస్ఆర్ & స్ట్రాటజిక్ ఇనిషియేటివ్స్, ఆస్టర్ డిఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ జినేష్ జోసెఫ్ – లీడ్ – నర్సింగ్ & మెడికల్ అఫైర్స్, సిఎస్ఆర్ , ఆస్టర్ ఎండి క్వాలిటీ కేర్ లిమిటెడ్ పి. కృష్ణ మోహన్ – వ్యవస్థాపకులు & సీఈఓ , ఉద్య దబను సహస్రభ ఫౌండేషన్ ( యుడిఎస్ ఫౌండేషన్ ), ఇండియా &యూఎస్ఏకార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మెరుగైన ఆరోగ్యం * ఎక్కువ ఆరోగ్య సేవల అందుబాటు * బలమైన సమాజాల నిర్మాణంహైదరాబాద్‌లో 2026లో ప్రారంభమవుతున్న ప్రాజెక్ట్ హెల్త్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, ఆరోగ్యంపై అవగాహన పెంచడం, అవసరమైన వారికి వైద్య సేవలను మరింత చేరువ చేయడం ప్రధాన లక్ష్యం.(వీడియోస్ మెడికల్ టీమ్)ఈ కార్యక్రమానికి వైద్య బృందం తరఫున ఆహ్వానించబడిన వారు:డా. ధరావత్ రెడ్డి,మెడికల్ డైరెక్టర్ డా. శివకాంత్ అలోర్ ఎండీ , ఎంఆర్సిపి (లండన్ )కన్సల్టెంట్ ఫిజిషియన్ & డయాబెటాలజిస్ట్ డా. సయ్యద్ ఓవైస్ హష్మి ఎండి – జనరల్ ఫిజీషియన్ ఆరోగ్యమే మహాభాగ్యం – ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం. అని యజమాన్యం తెలియజేశారు

# మంచాల గ్రామం నుండి జాపాల వెళ్ళే - బీటీ రోడ్డు పూర్తిగా గుంతల మయం

- **మంచాల సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి దూసరి సత్తయ్య గౌడ్.**
- **పాడైన బీటీ రోడ్డును పరిశీలన రాస్తారోకో చేసిన సిపిఎం పార్టీ నాయకులు**
- **ప్రమాదకరంగా మారిన మంచాల నుండి జాపాల వెళ్లే రోడ్డు వెంటనే మరమ్మతుల పనులు చేపట్టాలి.**





**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** మంచాల మండలం మంచాల నుండి జాపాల గ్రామం వరకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా పాడై పోయి గుంతల మయంగా మారిపోయి వాహనదారులకు ప్రమాదంగా మారిన బీటీ రోడ్డును మంచాల సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పరిశీలించి అనంతరం రాస్తారోకో నిర్వహించా రు జాపాల్ నుండి మంచాల వరకు రోడ్డు వేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ని ర్వహించి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిపిఎం పార్టీ మంచాల గ్రామ కార్యద ర్శి దుసరి సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయంలో మూడు సం వత్సరాల క్రితం ఆగపల్లి నుండి మంచాల వరకుబిటి రోడ్డు మంజూరు, అయినట్టుగా మంచాల దగ్గర తేది 09-09-2023న 4,30,00లక్షలు శిలాఫలకం బోర్డు ఏర్పాటు చేసి ప్రారంభించారు జా పాల నుండి మంచాల వరకు రోడ్డు ఇరువైపులా తవ్వి కంకర కూడా వేయడం జరిగిందితర్వాత రోడ్డు పనులు మరమ్మతులు చేయకుండా ఆపివేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యమా అధికారులనిర్ల క్ష్యమా తెలియదు ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రోడ్డు పనులు మర మ్మతులు చేపట్టడం లేదు అన్నారు.బీటీ రోడ్డు మరమ్మతులు చేయకపోవడంవల్ల ఇప్పుడు అంతా గుంతల మయమైనా రోడ్డు వాహనదారులకు ప్రమాదకరంగా మారింది అన్నారు.ఎంతోమంది వాహనదారులు ప్రమాదానికి గుర్రై గాయాల పాలు అయ్యారు,అని ఆవేదన వ్యక్తం చేశారు.మంచాల గ్రామం నుండి జాపాలకు గ్రామానికి వెళ్లాలంటే వాహనదారులు భయాందోళనకు గుర వుతున్నారు ఎక్కడ వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గుర్రై తామో అని ఆందోళన చెందుతున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మండల అధికారులు స్పందించిమంచాల నుండి జాపాల గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ప్రజలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలన్నీ ముట్టడించి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి దూసరి సత్తయ్యగౌడ్ ,ఏర్పుల యాదయ్య.చీరవర్కాల ప్రభాకర్, కొమురయ్య,గ్యార నరసింహ ,గ్యార రాజు, ఎర్పుల బాలరాజ్ ,ఎర్పుల,కృష్ణ, ఏర్పుల రమేష్, ఏర్పుల సురేష్ జంగల జగదీష ,ఏర్పుల రజిని, వర్కాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంతలో సౌకర్యాలు నిల్.. సమస్యలు ఫుల్

- **శాశ్వత స్థలం లేక ప్రధాన రోడ్డుపైనే వారాంతపు సంత**
- **ట్రాఫిక్‌కు అంతరాయం.. వ్యాపారులు, కొనుగోలుదారులకు ఇబ్బందులు**





**వికారాబాద్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: అధికారుల అలసత్వం, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వారాంతపు సంతలు ఏళ్ల తరబడి సమస్యలకు నిలయాలుగా మారుతున్నాయి. సంతల నిర్వహణకు శాశ్వత స్థలాలు లేకపోవడంతో ప్రధాన రహదారులు, రహదారి పక్కనే అంగడులు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఒకవైపు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుండగా, మరోవైపు వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వారాంతపు సంతలు రైతులకు, వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. రైతులు తాము పండించిన కూరగాయలు, ఇతర పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించడంతో మధ్యవర్తుల ప్రమేయం తగ్గి రైతులకు ప్రయోజనం కలుగుతుంది. అలాగే సంతల నిర్వహణ ద్వారా గ్రామపంచాయతీలకు తైబజార్ వేలం రూపంలో ఆదాయం సమకూరుతోంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న సంతలకు కనీస వసతులు లేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఎండకు.. వానకు అవస్థలుసంతల్లో వ్యాపారులు సరుకులు విక్రయించేందుకు, ప్రజలు కొనుగోళ్లు చేసేందుకు అనువైన షెడ్లు లేకపోవడంతో ఎండ, వర్షాల్లో ఇబ్బందులు తప్పడం లేదు. తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య సౌకర్యాలు కూడా సక్రమంగా లేకపోవడంతో ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు వినతులు అందించినా ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని వ్యాపారులు, స్థానికులు చెబుతున్నారు. శాశ్వత స్థలం ఏర్పాటు చేయాలిగ్రామాల్లో వారాంతపు సంతలు నిర్వహించే ప్రాంతాలను అధికారులు గుర్తించి ప్రత్యేకంగా శాశ్వత స్థలాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అక్కడ షెడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుధ్య సౌకర్యాలతో పాటు వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా చొరవ తీసుకుని ఏళ్లుగా కొనసాగుతున్న సంతల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని వ్యాపారులు, రైతులు, కొనుగోలుదారులు కోరుతున్నారు.

# గ్రామాభివృద్ధి ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- **సర్పంచ్ కమలమ్మ చెన్నయ్య**
- **బోడంపహాడ్ గ్రామంలో వికసిత్ గ్రామపంచాయతీ పై ప్రత్యేక కార్యక్రమం**



**షాబాద్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** షాబాద్ మండల పరిధిలోని బోడంపహాడ్‌లో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక రూపకల్పనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు స్థానిక సర్పంచ్ శ్రీమతి కమలమ్మ చెన్నయ్య మరియు ఏపీఓ వీరసింగ్ గారు హాజరై గ్రామాభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మరియు పరిశుభ్రతపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకోవాలని సూచించారు వర్షపు నీరు వృథా కాకుండా ఇంకుడు గుంతల్లోకి మళ్లించడం ద్వారా గ్రామంలో భూగర్భ జలమట్టం పెరుగుతుందని వివరించారు దీనితో పాటు గ్రామంలోని ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని వీధులు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు వ్యవసాయ పొలాలకు సరైన రహదారి సౌకర్యం లేని రైతులకు రహదారి సౌకర్యం తీసుకోవాలని తెలిపారు మరియు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు జాబ్ కార్డ్ హోల్డర్లు విధులకు హాజరై పంచాయతీ అభివృద్ధి పనుల్లో క్రియాశీలకంగా పాల్గొనాలనీ స్పష్టం చేశారు గ్రామాన్ని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశువుల వైద్యులు డాక్టర్ ప్రవీణ్, ఉప సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- కీర్తిశేషులు అంజయ్య లక్ష్మి, అనిల్ కుమార్ జ్ఞాపకార్థం అన్నదానం
- అన్నదానం మహాదానం: కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ
- పాల్గొన్నా కొండపోచమ్మ ఆలయ మాజీ ధర్మకర్త అయిత సత్యనారాయణ



**గజ్వేల్, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం అమావాస్య సందర్భంగా వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పితృపక్షాల సందర్భంగా కీర్తిశేషులు అంజయ్య లక్ష్మి , అనిల్ కుమార్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరు సత్యనారాయణ మాట్లాడుతూ పితృపక్షాల్లో అన్నదానం, వస్త్రదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పుణ్యం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అయిత సత్యనారాయణ, లయన్ దొంతుల సత్యనారాయణ, అత్తెల్లి లక్ష్మయ్య, ఉప్పల కృష్ణమూర్తి, జగ్గయ్యగారి శ్రీనివాస్, కైలాస ప్రశాంత్, దేవానంద్, గండే శ్రీనివాస్, స్వరాజ్య లక్ష్మి , వెంకటేష్, నవ్య, చంద్రశేఖర్, అరుణ తదితరులు, వారి కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

- సన్న రకాలకు క్వింటాకు రూ. 500 బోనస్
- గ్రేడ్ 'ఎ' ధాన్యానికి రూ. 2461 మద్దతు ధర
- మధ్యాహ్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ
- తలకొండపల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ గంట్ల కేశవరెడ్డి





**తలకొండపల్లి, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** తలకొండపల్లి,మండల కేంద్రంలోని పిఎసిఎస్ సెంటర్ వద్ద వానాకాలం (ఖరీఫ్) 2026–27 సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తలకొండపల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ గంట్ల కేశవరెడ్డి ఆధ్వర్యంలో (గురువారం) స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు. రైతులు తాము పండించిన వరి పంటకు ప్రభుత్వం కల్పించే కనీస మద్దతు ధరను పొందాలంటే.. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే సూచించారు.మద్దతు ధర మరియు బోనస్ వివరాలు:ఈ ఖరీఫ్ సీజన్‌కు గాను ప్రభుత్వం గ్రేడ్ 'ఎ' రకం ధాన్యానికి క్వింటాకు రూ. 2,461, సాధారణ రకానికి రూ. 2,441 మద్దతు ధరగా నిర్ణయించింది. దీనికి అదనంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగా 7 రకాల సన్న బియ్యం రకాలకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ చెల్లించనున్నారు.బోనస్ వర్తించే సన్న రకాలు: BPT 5204, RNR 15048, HMT సోనా, జై శ్రీరామ్ సెగ్మెంట్, KNM 1638, WGL 44, KNM 7715.నాణ్యతా ప్రమాణాలు ఇవే..రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉండాలని అధికారులు స్పష్టం చేశారు.ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్తాచెదారం, మట్టిపెడ్డలు లేకుండా శుభ్రం చేయాలి.తేమ శాతం: గరిష్టంగా 17.00% మాత్రమే ఉండాలి.

★ చెత్త, తాలు: 1.00% లోపు
★ మట్టి పెడ్డలు, రాళ్లు: 1.00% లోపు
★ పూర్తిగా తయారుకాని, ముడుచుకుపోయిన ధాన్యం: 3.00% లోపు
★ తక్కువ రకముల మిశ్రమం: 6.00% లోపు
★ చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం: 5.00% (అయితే మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం 4% మించరాదు).

ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులు ఉంటే జిల్లా కంట్రోల్ రూమ్‌ను గానీ, లేదా రాష్ట్ర ప్రభుత్వ టోల్ ఫ్రీ నంబర్లు 1967, 1800 425 00 333 లలో సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, ఆమన్గల్ మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ,కాంగ్రెస్ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు రమాదేవి,పాక్స్ డైరెక్టర్లు, ముఖ్య నాయకులు, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, రైతులు, కాంగ్రెస్ శ్రేణులు,సర్పంచులు,ఉపసర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌకూర్–యాప్రాల్‌లో అభివృద్ధి పనుల ఎస్టిమేషన్ల ప్రక్రియ వేగవంతం





**నేరేడ్ మెట్, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** కౌకూర్–యాప్రాల్ డివిజన్ పరిధిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదించిన అభివృద్ధి పనుల ఎస్టిమేషన్లను త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ కోరారు.ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ ప్రతిపాదనలను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు చూపించి, ప్రజా సమస్యల పరిష్కారానికి అందిస్తున్న సహకారానికి మల్లికార్జున్ కృతజ్ఞతలు తెలిపారు. కౌకూర్, యాప్రాల్ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రతిపాదిత పనులను త్వరగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతిపాదిత పనుల్లో భారతనగర్–కట్ట మైసమ్మ దేవాలయం వద్ద వరదనీటి కాలువ నిర్మాణం, భార్గపేట్‌లో సీసీ రోడ్డు, కిందిబస్తీలో సామాజిక భవనం, ధనంజయ ఎస్టేట్స్, ఆర్క్ మెజెస్టిక్‌లో సీసీ రోడ్లు, చిన్న కందిగూడలో నూతన నైపుణ్యాభివృద్ధి భవనం ఉన్నాయి. అలాగే మల్లికార్జున్‌నగర్‌లో వరదనీటి కాలువ, బతుకమ్మ కృతిక చెరువు అభివృద్ధి, ఓం శ్రీ హైట్స్–గ్రీన్‌వుడ్స్ రెసిడెన్సీ వద్ద వరదనీటి కాలువ, యాప్రాల్ ప్రధాన రహదారిపై గుంతల మరమ్మతులు, బీటీ రోడ్డు పనులను ప్రతిపాదించారు.ఈ పనులకు సంబంధించిన ఎస్టిమేషన్ల ప్రక్రియను వేగవంతం చేసి, తదుపరి దశలో పనులను త్వరగా ప్రారంభించాలని మల్లికార్జున్ కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న మల్కాజిగిరి జోన్ జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌కు కౌకూర్, యాప్రాల్ డివిజన్ల ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని మల్లికార్జున్ పేర్కొన్నారు.

## సేవే సంకల్పం.. సమాజ సేవే లక్ష్యం!



**మహేశ్వరం , అక్టోబర్ 01, నేటి శుభోదయ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్ల ప్రజాసేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్"లో భాగంగా కందుకూరు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన "అంగన్ మిలన్ సేవ" కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొక్క నర్సింహారెడ్డి పాల్గొన్నారు.బీజేపి మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల భవిష్యత్తుకు పునాది వేస్తూ, వారి విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, సమగ్ర వికాసం కోసం నిరంతరం సేవలందిస్తున్న అంగన్‌వాడీ సిబ్బందిని ఘనంగా సత్కరించి, సేవలను అభినందించారు.చిన్నారుల చిరునవ్వులోనే దేశ భవిష్యత్తు దాగి ఉంది. ఆ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి. వారి అంకితభావం, సేవా స్ఫూర్తి సమాజానికి ఆదర్శప్రాయమని ఈ సందర్భంగా కొనియాడారు."సేవే పరమావధి – దేశమే ప్రథమం" అనే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల, ప్రధాన కార్యదర్శులు చిలుకల రఘునందన్,గౌర ప్రభాకర్ ముచర్ల ఎంపిటీసీ బక్క మల్లేష్,మండల ఉపాధ్యక్షుడు రవీందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, యూవమోర్చ మండల అధ్యక్షుడు సామల దయాకర్ రెడ్డి, మండల కార్యదర్శి నర్సిమ్మా జైత్వారం ఉపసర్పంచ్ నవీన్ ముచర్ల ఉపసర్పంచ్ తెరటి రవీందర్ చెన్నయ్య క్రిష్ణ గౌడ్ వెంకటేష్ అనిల్, మహేందర్, సాయి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## లాన్ టెన్నిస్‌లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



**మంథని, అక్టోబర్-01, నేటి శుభోదయ :** జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ లాన్ టెన్నిస్ పోటీల్లో మంథనిలోని కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన బి. సంజయ్ రామానుజన్, ఎస్. హన్షిత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జిల్లా స్థాయిలో అద్భుతమైన ఆటతీరుతో విజయం సాధించిన విద్యార్థులను ఎస్‌జీఎఫ్ సెక్రటరీ సమ్మయ్య, కొమురోజు శ్రీనివాస్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, మంథని ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఓబీసీ మోర్చా బలోపేతమే లక్ష్యం: బీజేపీ నూతన పదాధికారులు తిరుమణి రవి గౌడ్, ఇమ్మడి మహేష్





**తలకొండపల్లి, అక్టోబర్-01, నేటి శుభోదయ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఓబీసీ మోర్చా నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది.ఇందులో భాగంగా తలకొండపల్లి మండలానికి చెందిన తిరుమణి రవి గౌడ్‌ను జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా, వెంకట్రావుపేట్ సర్పంచ్ ఇమ్మడి మహేష్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది.తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి, జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారికి, నాగర్‌కర్నూల్ జిల్లా పార్టీ నాయకులకు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్షుడు జెట్టి వెంకటేష్‌కు నియామకమైన నేతలు తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకుడికి, కార్యకర్తకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా తిరుమణి రవి గౌడ్ మాట్లాడుతూ..పార్టీ అప్పగించిన ఈ బాధ్యతను కేవలం ఒక పదవిగా కాకుండా, ఓబీసీ సమాజానికి మరియు పార్టీకి సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పెద్దల మార్గదర్శకత్వంలో, కార్యకర్తల సంపూర్ణ సహకారంతో నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అంకితభావంతో పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని రవి గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## వికారాబాద్‌లో మున్సిపల్ తీరుపై అసహనం

- మొన్న దీపాల సమస్య.. నేడు మురుగు.. రేపు ఏమిటో?



**వికారాబాద్ , అక్టోబర్ 1, నేటి శుభోదయ :** వికారాబాద్: పట్టణంలోని 23వ వార్డులో మురుగు సమస్యపై స్థానిక కౌన్సిలర్ కిరణ్ పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య పనులకు సరిపడా సిబ్బంది లేక పోవడంతో ఒకే ఒక్క కార్మికుడితో పనులు కొనసాగుతున్నాయని, దీంతో మురుగు పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న కౌన్సిలర్ కిరణ్ స్వయంగా పారిశుద్ధ్య పనుల్లోకి దిగడంతోపాటు విద్యుత్ సంబంధిత పనులను కూడా చేపడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రజాప్రతినిధి స్వయంగా సమస్యల పరిష్కారానికి రంగంలోకి దిగాల్సిన పరిస్థితి రావడంపై స్థానికులు మున్సిపల్ అధికారుల తీరుపై ప్రశ్నలు సంధిస్తున్నారు.కౌన్సిలర్ విజ్ఞప్తులను అధికారులు పట్టించుకోకుండా సమస్యలను నాన్చడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి 23వ వార్డులో తగినంత పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి, మురుగు సమస్యతోపాటు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా తలకొండపల్లి జూనియర్ కాలేజ్ ఫ్రెషర్స్ డే వేడుకలు

- లక్ష్యసాధనకు క్రమశిక్షణే మార్గం
- విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలి
- కళాశాల అధ్యాపకులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపు
- దేవకి గార్డెన్ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు






**తలకొండపల్లి, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** విద్యార్థులు విద్యార్థి దశ నుంచే భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలనీ, క్రమశిక్షణతో కూడిన చదువుతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకీ గార్డెన్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రషర్స్ డే (నూతన విద్యార్థుల స్వాగతోత్సవం) వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలబడాలంటే కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, విద్యతో పాటు నైపుణ్యాలను (స్కిల్స్) పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.అప్పుడే ఆధునిక ప్రపంచంలో వచ్చే ఉన్నత అవకాశాలను అందుకోగలరని ఆకాంక్షించారు. కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యం,అధ్యాపకులపై ఉందన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందించాలని ఆయన కోరారు.కళాశాలకు వచ్చే ప్రతి విద్యార్థిని ఒక ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, సీనియర్ విద్యార్థులు మరియు నూతనంగా చేరిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంషాబాద్ జోన్‌లో వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక వాహనాలు



**శంషాబాద్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** శంషాబాద్ జోన్ పరిధిలో వీధి కుక్కల సమస్యను నియంత్రించేందుకు జీహెచ్ఎంసీ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వీధి కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాగ్ క్యాచింగ్ వాహనాలను జోనల్ కమిషనర్ కె. చంద్రకళ గురువారం ప్రారంభించారు. జోన్ పరిధిలో వీధి కుక్కల బెడదకు సంబంధించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించేందుకు ఈ వాహనాలను వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వీధి కుక్కల సమస్యను గుర్తించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వీధి కుక్కల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు తమ సమస్యలను జీహెచ్ఎంసీ దృష్టికి తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇందుకోసం జీహెచ్ఎంసీ టోల్‌ఫ్రీ నంబర్ 040–21111111కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నమోదు చేసుకుని సంబంధిత సిబ్బంది ద్వారా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. వీధి కుక్కల నియంత్రణలో భాగంగా ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు.

## ఓబీసీ కులగణన సాధనకై శంషాబాద్‌లో భారీ బహిరంగ సభ



**శంషాబాద్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** జాతీయ జనగణనలో ఓబీసీ కులాల గణన చేపట్టాలనే డిమాండ్‌తో శంషాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన శంషాబాద్‌లోని గొల్లగూడ రోడ్డులో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఓబీసీల జనాభా వివరాలు అధికారికంగా నమోదు కావడం ద్వారా వారికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులను మరింత సమగ్రంగా అంచనా వేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓబీసీ కులగణన డిమాండ్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, ప్రస్తుత, మాజీ గ్రామ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చేలా జన సమీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని వీర్లపల్లి శంకర్ సూచించారు. ఓబీసీ కులగణన కోసం చేపడుతున్న కార్యక్రమానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి, సభకు పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించాలని ఆయన కోరారు. అక్టోబర్ 4న శంషాబాద్‌లో జరిగే బహిరంగ సభకు ఓబీసీ వర్గాలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## మహిళా థీమ్ పార్క్ నూతన కమిటీ ఏర్పరచుకున్న సందర్భంగా శుభాకాంక్షలు

### - మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**బి.యన్ రెడ్డి నగర్, అక్టోబర్-01, నేటి శుభోదయ :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మహిళా థీమ్ పార్క్ నూతన కమిటీని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నూతన కమిటీ ఎన్నిక మరియు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ.. నూతన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.మహిళా థీమ్ పార్క్ నిర్వహణను మరింత మెరుగుపరచడానికి ఈ నూతన కమిటీ ఎంతో బాధ్యతాయుతంగా పనిచేస్తుందని మరియు కాలని సభ్యుల ఆరోగ్యం, ఆహ్లాదం మరియు భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ పార్కును మరింతగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని. కాలనీవాసులు తమ తీరిక సమయంలో ప్రశాంతంగా గడపడానికి, వాకింగ్ మరియు వ్యాయామం చేసుకోవడానికి ఈ పార్క్ ఎంతో దాహోదపడుతుందని,పార్క్ అభివృద్ధికి మరియు కాలనీలోని సమస్యల పరిష్కారానికి మా వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, బిజెపి పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు కాలనీ ప్రతినిధులుసాంబశివరావు, కూర్మా రావు, సోమయాజులు, చంద్రశేఖర్ రెడ్డి, సాయికుమార్, పంపన వెంకటేశ్వర్లు, బసవయ్య, నూతన అధ్యక్షురాలు వర్ధిని, సెక్రటరీ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు శివ నాగేశ్వర్, ట్రెజరర్ నరసింహారెడ్డి, జాయింట్ సెక్రటరీ హైమావతి, కార్యవర్గ సభ్యులు జైపాల్ రెడ్డి,వాణి, నిర్మల, ప్రవీణ్, శ్రీధర్ మరియు రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీధర్ రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రవిశంకర్, శరత్ కుమార్, లీలానాథ్, శ్రీనివాస్ రావు,సుధీర్ కుమార్, శబరినాథ్, కామేష్, విజయ్, మురళి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ నోటీసులకు ఆన్లైన్ ద్వారా ధృవీకరణ పత్రాలు అందించవచ్చు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి





**నిజామాబాద్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు వ్యక్తిగతంగా బీ.ఎల్.ఓలను నేరుగా కలువకుండా,ఆన్లైన్ లో ఈ–మెయిల్,వాట్సప్ ల ద్వారా కూడా సంబంధిత ధృవీకరణ పత్రాలను పంపవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతి గురించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు.ఫారం–6,ఫారం–7,ఫారం–8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.మ్యాపింగ్ జరగని వారికి పేరు,ఇతర వివరాలలో వ్యత్యాసం కలిగి ఉన్న వారికి ఎస్ఐఆర్ లో భాగంగా జారీ చేసిన నోటీసులకు సంబంధించి విచారణ పక్కాగా జరపాలన్నారు.అనర్హులుగా ఉన్నట్లు నిర్ధారణ అయితే,అలాంటి వారికి స్పీకింగ్ ఆర్డర్స్ ద్వారా తెలియజేయాలని అన్నారు.ఇంకనూ ఎవరికైనా నోటీసులు జారీ కాకపోతే వెంటనే నోటీసులు అందజేయాలన్నారు.ఎస్.ఐ.ఆర్ పురోగతి గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ....జిల్లాలో ఇంకనూ 6106 మందికి నోటీసులు అందించాల్సి ఉందన్నారు.నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో 3865 నోటీసులు పెండింగ్ లో ఉన్నాయని,ఆర్మూర్ లో 1631,బోధన్ లో 16,బాన్సువాడ సెగ్మెంట్ లో 437,బాల్కొండ నియోజకవర్గంలో 157 నోటీసులు ఇంకనూ అందించాల్సి ఉందని తెలిపారు.వీరిలో అత్యధిక మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళడం,ఓటరు జాబితాలో పొందుపరచిన చిరునామాలలో ఉండకపోవడం వంటి కారణాల వల్ల నోటీసులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు.బీ.ఎల్.ఓలను క్షేత్రస్థాయిలో వారి ఇళ్ళకు పదేపదే పంపిస్తూ నోటీసులు అందించే ప్రయత్నం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పురోగతి గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం తెలియజేస్తున్నామని, ఈ.ఆర్.ఓ, ఏ.ఈ.ఆర్.ఓల కార్యాలయాల నోటీసు బోర్డులలో కూడా సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.కాగా,ఇప్పటికే నోటీసులు అందుకున్న ఓటర్లు బీ.ఎల్.ఓలను నేరుగా కలిసే అవకాశం లేనట్లైతే ఆన్లైన్ ద్వారా వాట్సప్,ఈ–మెయిల్ ద్వారా సంప్రదించి ధృవీకరణ పత్రాలు పంపవచ్చని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలని,హియరింగ్ ను పారదర్శకంగా నిర్వహిస్తూ,నిర్ణీత గడువు లోపు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు పాల్గొన్నారు.

# మంథని కమ్యూనిటీ కిచెన్‌కు విశేష స్పందన





**మంథని, అక్టోబర్-01, నేటి శుభోదయ :** విద్యార్థులకు ఉదయాన్నే పోషకాహార అల్పాహారం అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో భాగంగా మంథనిలో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ నెల రోజులుగా విజయవంతంగా కొనసాగుతోంది. వ్యవసాయ మార్కెట్ యార్డులోని 8 వేల చదరపు అడుగుల షెడ్‌లో ఏర్పాటు చేసిన ఈ కిచెన్‌ను ఆగస్టు 24న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించారు.ప్రస్తుతం ఈ కేంద్రం నుంచి పెద్దపల్లి జిల్లాలోని 8 మండలాల పరిధిలోని 325 ప్రభుత్వ పాఠశాలలు, 9 జూనియర్ కళాశాలలు.. మొత్తం 334 విద్యాసంస్థల్లోని 17,244 మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందిస్తున్నారు. ప్రత్యేక వాహనాల ద్వారా పాఠశాలలకు సకాలంలో చేరేలా పంపిణీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో అల్పాహారం తయారు చేసి ప్యాకింగ్, రవాణా ప్రక్రియలను సిబ్బంది సమన్వయంతో నిర్వహిస్తున్నారు.హాజరులో 15 శాతం పెరుగుదల బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం అమలుతో విద్యార్థుల హాజరులో సానుకూల మార్పు కనిపిస్తోందని అధికారులు తెలిపారు. సగటు హాజరు సుమారు 15 శాతం పెరిగినట్లు పేర్కొన్నారు. ఉదయాన్నే అల్పాహారం అందుబాటులో ఉండటంతో విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు వస్తున్నారని, చదువుపై ఆసక్తి, ఏకాగ్రత పెరుగుతున్నట్లు ఉపాధ్యాయులు చెబుతున్నారు.మండలాల వారీగా..పెద్దపల్లి 4,896, మంథని 1,899, ఓదెల 1,605, శ్రీరాంపూర్ 1,828, కమాన్‌పూర్ 1,231, ముత్తారం 1,231, రామగిరి 1,872, సుల్తానాబాద్ 2,682 మంది విద్యార్థులకు అల్పాహారం అందుతోంది.ఆరు రకాల మెనూవిద్యార్థులకు వారంలో వివిధ రకాల అల్పాహారాన్ని అందిస్తున్నారు. ఇడ్లీ–సాంబార్, పూరీ–ఆలూ కుర్మా, దోస–చట్నీ, ఉప్మా–చట్నీ, మిల్లెట్ ఇడ్లీ–సాంబార్, బోండా–చట్నీ తదితరాలను మెనూలో చేర్చారు.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమానికి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా (హెచ్ కె ఎం సి ఎఫ్ ) అమలు భాగస్వామిగా వ్యవహరిస్తోంది. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహార స్థితి మెరుగుపడటంతో పాటు చదువుపై ఏకాగ్రత పెంపొందించడంలో ఈ కార్యక్రమం దోహదపడుతోందని నిర్వాహకులు తెలిపారు.

# వనస్థలిపురంలో ఘనంగా ప్రారంభమైన సీఎంఆర్ షాపింగ్ మాల్

- ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సినీ నటి మీనాక్షి చౌదరి.. ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన
- ప్రారంభోత్సవ ఆఫర్‌గా రూ.89కే ప్రింటెడ్ క్రేప్ చీర








**వనస్థలిపురం, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ నూతన షోరూమ్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. నాణ్యత, విస్తృతమైన వస్త్ర కలెక్షన్లు, వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న సీఎంఆర్ సంస్థ మరో నూతన షోరూమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా హాజరై షోరూమ్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీఎంఆర్ గ్రూప్ చైర్మన్ మావూరి వెంకట రమణ, డైరెక్టర్ మావూరి బాలాజీతో పాటు మాజీ ఎంపీ, ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, ఎల్బీనగర్ బీజేపీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, పి. ఈశ్వరమ్మ యాదవ్, షోరూమ్ యజమాని పి. కృష్ణ యాదవ్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలి కొనుగోలుదారుగా పి. కృష్ణ యాదవ్, నిలిచారు.ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ సీఎంఆర్ షాపింగ్ మాల్‌లోని చీరల కలెక్షన్లు తనకు ఎంతో నచ్చాయని తెలిపారు. తాను కూడా క్రమం తప్పకుండా సీఎంఆర్‌లో షాపింగ్ చేస్తుంటానని, ఇక్కడ లభించే విభిన్నమైన చీరల డిజైన్లు, ఆకర్షణీయమైన కలెక్షన్లు ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయని పేర్కొన్నారు. వనస్థలిపురం ప్రజలకు తనపై ఎంతో అభిమానం ఉందని, అదే విధంగా తనకూ ఇక్కడి ప్రజలంటే ఎంతో ఇష్టమని చెప్పారు. అనంతరం వేదికపై పాటలకు నృత్యం చేస్తూ అభిమానులను, ప్రేక్షకులను అలరించారు. దీంతో ప్రారంభోత్సవ వేడుక సందడిగా సాగింది.అన్ని వయసుల వారికి విస్తృతమైన వస్త్ర కలెక్షన్లునూతన షోరూమ్‌లో చీరలు, సంప్రదాయ దుస్తులు, పురుషులు, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్త్రాలతో పాటు వివిధ రకాల ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ కలెక్షన్లను అందుబాటులో ఉంచారు.కుటుంబ సభ్యులందరికీ ఒకే చోట షాపింగ్ చేసుకునే సౌకర్యం కల్పించేలా షోరూమ్‌ను రూపొందించారు.ఈ సందర్భంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ చైర్మన్ మావూరి వెంకట రమణ మాట్లాడుతూ. . వినియోగ దారుల కు నాణ్యమైన ఉత్పత్తులను ఆకర్షణీయమైన ధరలకు అందించడంతో పాటు ప్రతి షాపింగ్‌ను మధురమైన అనుభూతిగా మార్చడమే తమ లక్ష్యమని తెలిపారు.వినియోగదారుల ఆదరణతో మరిన్ని ప్రాంతాలకు తమ సేవలను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు.ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు,నూతన షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రింటెడ్ క్రేప్ చీరను కేవలం రూ.89కే అందిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. అంతేకాకుండా అన్ని విభాగాల్లోనూ పలు ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు.వనస్థలిపురం, పరిసర ప్రాంతాల ప్రజలకు నూతన షోరూమ్ అందుబాటులోకి రావడంతో స్థానికంగా మరో షాపింగ్ గమ్యస్థానం ఏర్పడింది.వినియోగదారులు షోరూమ్‌ను సందర్శించి విస్తృతమైన వస్త్ర కలెక్షన్లను, ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని సీఎంఆర్ యాజమాన్యం ఆహ్వానించింది.

# పాలమూరు యూనివర్సిటీ పరీక్షా ఫలితాలు విడుదల

- బీటెక్ 2వ సెమిస్టర్‌లో 68.68 శాతం ఉత్తీర్ణత
- ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ 8వ సెమిస్టర్‌లో 57.17 శాతం నమోదు



**మహబూబ్ నగర్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన బీటెక్ 2వ సెమిస్టర్, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ 8వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను యూనివర్సిటీ వీసీ ఆచార్య శ్రీనివాస్ గురువారం విడుదల చేశారు. యూనివర్సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఫలితాలను అధికారికంగా ప్రకటించారు.బీటెక్ 2వ సెమిస్టర్ పరీక్షల్లో 68.68 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. అలాగే ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ 8వ సెమిస్టర్ పరీక్షల్లో 57.17 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పరీక్షలకు హాజరైన విద్యార్థులు తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో పరిశీలించుకోవచ్చని వీసీ ఆచార్య శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల్లో సాధించిన ఫలితాలను విశ్లేషించుకుని, భవిష్యత్‌లో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చేందుకు కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్యలో విద్యార్థుల ప్రతిభను పెంపొందించేందుకు యూనివర్సిటీ తరఫున అవసరమైన విద్యా సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, ఫలితాల ప్రకటన ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసిన పరీక్షల విభాగం అధికారులను ఆయన అభినందించారు.ఫలితాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండటంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎక్కడి నుంచైనా ఫలితాలను తెలుసుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను పరిశీలించుకోవడంతో పాటు, తదుపరి విద్యా ప్రణాళికపై దృష్టి సారించాలని సూచించారు.కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబు, పరీక్షల విభాగం అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఫలితాల విడుదలతో విద్యార్థులు తమ విద్యా ప్రగతిని తెలుసుకునే అవకాశం లభించింది.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం బాధ్యతలు స్వీకరించారు.దాదాపు రెండు నెలల పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రసూతి సెలవులో ఉండగా, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇంచార్జి కలెక్టర్ గా విధులు నిర్వర్తించారు .సెలవు ముగిసిన మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి తిరిగి నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

# మంథని ఆటో అసోసియేషన్ అధ్యక్షుడిగా గడిపల్లి శ్రీను

- 51 ఓట్ల మెజార్టీతో విజయం



**మంథని, అక్టోబర్-01, నేటి శుభోదయ :** మంథని ఆటో అసోసియేషన్ అధ్యక్షుడిగా గడిపల్లి శ్రీను ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి నిర్వహించిన ఎన్నికల్లో ప్రత్యర్థి ఎం.డి. ఏజాజ్‌పై 51 ఓట్ల మెజార్టీతో శ్రీను విజయం సాధించారు.ఎన్నికల ఫలితాల అనంతరం ఆటో కార్మికులు, అసోసియేషన్ సభ్యులు శ్రీనుకు అభినందనలు తెలిపారు. పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సభ్యుల సంక్షేమం, అసోసియేషన్ ఐక్యతకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆటో కార్మికులు విజయోత్సవం నిర్వహించారు.

# బాన్సువాడ నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై చర్చ



**నిజామాబాద్, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ మెమోరి యల్ శ్రీనివాస్ రావు,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు,కార్యకర్తల సమన్వయం,పార్టీని మరింత బలోపేతం చేయడం తదితర అంశాలపై కేటీఆర్ తో సుదీర్ఘంగా చర్చించారు.బాన్సువాడలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేస్తామని శ్రీనివాస్ రావు తెలిపారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- 59 మంది స్వచ్ఛందంగా రక్తదానం




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా ఇంజిరామ్‌లో 219వ బెటాలియన్ సీఆర్పీఎఫ్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఆపరేషన్ కొంటా అధికారి, డీఐజీ రాజేష్ పాండే శిబిరాన్ని ప్రారంభించారు. కమాండెంట్లు ప్రేమ్ జీత్ కుమార్, విజయ భాస్కర్, పార్థసారథి ఘోష్, విశ్వదీప్, సుధీర్ కుమార్ చౌహాన్, మెడికల్ ఆఫీసర్ డా. సుప్రియ, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 59 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రాజేష్ పాండే మాట్లాడుతూ రక్తదానం గొప్ప మానవతా సేవ అన్నారు. ప్రమాద బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ అనీమియా, క్యాన్సర్ బాధితులకు అత్యవసర సమయాల్లో రక్తం ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు.రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డా. ఎస్.ఎల్. కాంతారావు, వైస్ చైర్మన్ చల్లగుళ్ల నాగేశ్వరరావు రక్తదాతలను అభినందించారు. భద్రాచలంలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆధునిక సౌకర్యాలతో సురక్షితమైన రక్తాన్ని అవసరమైన వారికి అందిస్తోందని తెలిపారు. అనంతరం సీఆర్పీఎఫ్ అధికారులను సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డా. ఏ.ఎస్.ఆర్. చంద్ర ప్రసాద్, జిల్లా కోశాధికారి టి.వి. బాలయోగి, బి.బి.జి. తిలక్, ఎం.బి. నర్సారెడ్డి, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జూనియర్ ఖో-ఖో జట్ల ఎంపికలు : తోట జయప్రకాష్



**శామీర్ పేట్, అక్టోబర్01, నేటి శుభోదయ :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జూనియర్ ఖో-ఖో (బాలబాలికల) జట్ల ఎంపికలను ఈనెల 4న నిర్వహించనున్నట్లు రంగారెడ్డి ఖో-ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తోట జయప్రకాష్ తెలిపారు. తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న 45వ రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో ఛాంపియన్‌షిప్ 2026-27 పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ ఎంపికలకు 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాలబాలికలు వయస్సు+బరువు+ఎత్తు 250 కి ఉంచకుండా ఉన్నవారు అర్హులని, జనవరి 1, 2009 తర్వాత జన్మించి డిసెంబర్ 31, 2026 నాటికి 18 ఏళ్లు పూర్తికాని క్రీడాకారులు మాత్రమే హాజరుకావాలని జయప్రకాష్ స్పష్టం చేశారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డుతో ఈనెల 4వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ఆయన సూచించారు. ఎంపికల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా జట్లకు ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతిభావంతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఆయన, ఇతర వివరాల కోసం జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షురాలు మంజుల (9848288170), లావణ్య (9550138106) నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మిసెస్ వర్ల్డ్ కప్ విజేతకు ఘన స్వాగతం






**శంషాబాద్, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** లఖ్‌నవూ వేదికగా 50 దేశాల పోటీదారులతో జరిగిన మిసెస్ వర్ల్డ్ కప్ పోటీల్లో విజేతగా నిలిచిన ఆశా దీపిక తొలి సారిగా భారత్‌కు చేరుకున్నారు. బుధవారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆమెకు కుటుంబ సభ్యులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. విజేతగా నిలిచి స్వదేశానికి వచ్చిన ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆశా దీపిక మాట్లాడుతూ తాను తెలంగాణలో పెరిగానని, ఆ తర్వాత యూఎస్ వెళ్లి అక్కడ ఏఐ టెక్నాలజీలో పని చేస్తున్నానని తెలిపారు. భారత ప్రభుత్వానికి చెందిన పలు ప్రాజెక్టుల్లో పని చేస్తూనే ఇంటర్నేషనల్ పేజెంట్రీ ప్రాజెక్టులోకి వెళ్లి మిసెస్ వరల్డ్‌గా గెలవడం గర్వంగా ఉందన్నారు. 50 దేశాల నుంచి పోటీదారులు రావడంతో పోటీ చాలా కఠినంగా ఉందని, హైదరాబాద్ నుంచి వెళ్లి ఇండియాకు ప్రాతినిధ్యం వహించి గెలవడం ఇంకా నమ్మశక్యంగా లేదన్నారు. తాను చేసే సర్వీసు చూసి ఇతరులు కూడా సర్వీసు చేయాలని కోరుకుంటున్నానని, అందరికీ ఆరోగ్యకరమైన ఆహారం అందాలన్నదే తన భవిష్యత్తు లక్ష్యమని, అందుకోసం దేశంలోనే కాక ఇతర దేశాల్లోనూ ప్రాజెక్టులు చేస్తున్నానని పేర్కొన్నారు.

## ప్రజాప్రతినిధులపై నిరాధార ఆరోపణలు సరికాదు

- ఉప సర్పంచ్ అచ్చా నవీన్ స్పష్టత

**పినపాక, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** గ్రామ పంచాయతీ పాలన, నిధుల వినియోగంపై ఆధారాలు లేని తప్పుడు ప్రచారాలు చేయడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని తోగ్గూడెం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ అచ్చా నవీన్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

**ఆధారాలు లేకుండా రాస్తే పాత్రికేయ వ్యవస్థకే గౌరవ లోపం:**
గ్రామ పంచాయతీలలో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపిస్తున్నవారు, అందుకు సంబంధించిన ఆధారాలను సవివరంగా నిరూపించాలని ఆయన సవాల్ చేశారు. "వార్త అంటే కేవలం ఆరోపణ కాదు... ఆధారాలతో కూడిన వాస్తవం. ఎలాంటి నిజాలు లేకుండా లేని పోనివి సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టించడం సరైన పద్ధతి కాదు. ఆధారాలతో వార్తలు రాసినప్పుడే విలేకరులకు, ఆ వ్యవస్థకు సమాజంలో గౌరవం ఉంటుంది. కేవలం ప్రజాప్రతినిధులను ప్రజల్లో చులకన చేసే ఉద్దేశంతోనే ఇటువంటి కథనాలు ప్రచురిస్తున్నారు" అని ఖండించారు.

**మీడియా ముసుగులో స్వార్థ ప్రయోజనాలు తగవు:**
సాటి విలేకరిగా పాత్రికేయులకు ఇవ్వాల్సిన గౌరవ మర్యాదలు తనకు స్పష్టంగా తెలుసని మీడియా పేరును అడ్డం పెట్టుకుని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విలేకరి ముసుగులో నిరాధార ప్రచారాలు చేస్తూ వ్యవస్థను బద్నాం చేయాలని చూసే వారి వివరాలు, ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, త్వరలోనే వాటన్నింటినీ బయటపెడతామని తెలిపారు.

**బాధ్యతాయుతమైన ధోరణి అవసరం:**
ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన మీడియా వేదికలను వ్యక్తిగత, రాజకీయ కక్షలకు ఉపయోగించుకోవడం సరికాదని నవీన్ హితవు పలికారు. పంచాయతీ నిధులు లేదా పరిపాలనపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, తగిన ఆధారాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసి విచారణ జరిపించాలి తప్ప, మీడియాను బురదజల్లే వేదికగా మార్చడం సమర్థనీయం కాదని స్పష్టం



చేశారు.విజ్ఞులైన పత్రికా సోదరులు, మిత్రులు ఇలాంటి చెడు సంప్రదాయాలకు దూరంగా ఉండాలని, ప్రజాప్రతినిధుల ప్రతిష్ఠను దెబ్బతీసేలా ప్రచురిస్తున్న నిరాధార ప్రచారాలకు వెంటనే స్వస్తి పలకాలని ఉపసర్పంచ్ అచ్చా నవీన్ కోరారు.

## ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తున్న నిజామాబాద్ పోలీస్ కళాబృందం

- మాదకద్రవ్యాల వైపు యువత మొగ్గుచూపకుండా చర్యలు
- రోడ్డు ప్రమాదాల నివారణ,సైబర్ నేరాల పట్ల అప్రమత్తం,మహిళల రక్షణకోసం కొత్త చట్టాలపై అవగాహన
- జనవరి నుండి సెప్టెంబర్ వరకు 106 అవగాహన కార్యక్రమాల నిర్వాహణ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వెల్లడి

**నిజామాబాద్, అక్టోబర్ 01, నేటి శుభోదయ :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్ పోలీస్ స్టేషన్ల పరిధిలలో గల గ్రామాలకు పోలీస్ కళాబృందం వెళ్లి ప్రజలను చైతన్య పర్చడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.పోలీస్ సిబ్బంది ఒక కళాబృందముగా ఏర్పడి ప్రతీ పల్లెలో తీవ్రతరమైన సైబర్ నేరాలు,డ్రగ్స్ వినియోగం,మహిళల రక్షణ,ముఢనమ్మకాల పై అవగాహన కల్పిస్తూ,ప్రజలను కొంత మంది స్వార్ధ పరులు వారి యొక్క బలహీనతను సొమ్ము చేసుకుంటునారన్న సమాచారం మేరకు ప్రజల మనస్సులో ఇంకా పటిష్టంగా ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ కళాబృందం వినూత్న ప్రచార పద్ధతులను చేపట్టింది.పలెల్లల్లో,పట్టణాల్లో సాగుతున్న ఈ కార్యక్రమాల్లో కళా బృందం పాటల నాటకాల రూపంలో ప్రజలను అలరిస్తూనే,మోసపూరిత మానసిక దోపిడి నుంచి వారిని కాపాడే సందేశానీ చక్కగా విరబూస్తోంది.నిజామాబాద్ పోలీస్ వ్యవస్థ ఒక పేరు"పోలీను కళా బృందం" ఇందులో భాగంగా ప్రజల జీవితాలలో వెలుగు నింపుటకు స్వచ్ఛంద కార్యక్రమం చేపట్టింది.అట్టి స్వచ్ఛంద పోలీసు వ్యవస్థ వీరు ప్రతీ పల్లె పల్లెలు తిరిగి రాత్రి ఆనక,పగలు అనక ప్రజలకు పాటల రూపంలో మరియు నాటక రూపాలలో పీడిత ప్రజలను చైతన్య పరుస్తూ వారి బయందోళనలను పారద్రోలివారి యొక్క జీవితాలలో వెలుగు నింపటముతో నిజామాబాద్ పోలీస్ కళా బృందం సభ్యులు అహోర్నిషలు కృషి చేస్తున్నారు.ఈ పోలీస్ కళాబృందం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సమాజంలో తప్పులు,నేరాలు జరుగకుండా ముందస్తుగా ప్రజలలో పాటలు మరియు నాటకాల రూపంలో చైతన్యం కలిగిం



చడం

**ఇందులో ప్రధానంగా పోలీస్ కళాబృందం చైతన్య పరుస్తున్న అంశాలు**

1) కల్తీ కల్లు వద్దు జీవితం ముద్దు,కల్తీ కల్లు వలన అనారోగ్యానికి గురవుతారని
2)రోడ్డు భద్రతపై అవగాహన: ముఖ్యంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని,రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం హెల్మేటు పెట్టు కోకపోవడం,సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,అతి వేగంగా వెల్లడం,మద్యం సేవించి వాహానం నడపటం,రాంగ్ రూట్లో వెల్లడం,ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబందనలు ప్రతీ ఒక్కరు పాటించాలని రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ప్రతీ ఒక్కరి ప్రధాన కర్తవ్యం
3) మహిళల రక్షణ కోసం ప్రస్తుతం కొత్త చట్టాలపై మహిళలకు అవగాహణ,వారి రక్షణే ప్రధాన ధ్వేయం
4) మహిళలు ఏవైనా అసౌకర్యానికి గురైనప్పుడు షీ టీమ్ నెంబర్ 87126-59795 లేదా డయల్ 112 కు కాల్ చేసి సద్వినియోగం చేసుకోవాలని
5) మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు: CEIR పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేయించుకోవచ్చు
6) అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ సేవల కోసం డయల్ 112 ఉపయోగించుకోవాలని
7) ఆన్లైన్ మోసాల పై హెచ్చరిక సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తంగా ఉండండి.ఏదైనా మోసానికి గురైతే



టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫోన్ చేయాలని
8) మాదకద్రవ్యాల వినియోగం నేరం చట్టపరమైన శిక్షకు లోనవుతారు.యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలి.మాదక ద్రవ్యాల సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే 1908 కు అందించగలరు.
9) యువత చెడు దారుల్లో వెల్లకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు
10) ప్రతీ గ్రామంలో సి.సి కెమెరాల ఏర్పాటు వాటి సంరక్షణ
11) చైన్ స్నాచర్ల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు వాటిపై

పాట ల తో, నాట కాల తో, మాట ల తో ప్రజలకు అర్ధం అయ్యే విధంగా అవగాహణ కల్పించడం జరుగుతుంది.నిజామాబాద్ పోలీస్ కళా బృందం వారు జనవరి 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు 106 కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కళాబృందానికి అన్ని గ్రామాలలో ప్రదర్శన సమయంలో మంచి స్పందన వస్తుందని,ప్రజల లో చైతన్యం తీసుకొని రావడం మాత్రమే మా ప్రధాన కర్తవ్యం అని ప్రధానంగా సామాజిక అంశాలు,చట్టాలు,హక్కులపై చాలా మందికి అవగాహాన కల్పించడం జరిగిందని,నూతన పద్ధతులతో ప్రజలలోకి వెలుతున్నారని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడించారు.ఈ కళాబృందం పర్యటనల వలన ప్రతీ గ్రామాలలో ఎంతో మార్పురావడం జరుగుతుంది.ఆన్లైన్ మోసాల గురించి కూడా ప్రజలను చైతన్యం చేయడం జరిగింది.సైబర్ నేరగాండ్ల బారీన పడకుండా జాగ్రత్తలు పాటించాలని తెలియజేస్తున్నారు.

# సోలార్ విద్యుత్‌పై విస్తృత ప్రచారం కల్పించాలి. డీఈ ప్రభాకర్

**మంథని, అక్టోబర్-01, నేటి శుభోదయ :** సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని డీఈ ఆపరేషన్ మంథని వి. ప్రభాకర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న సేవా సేతు అభియాన్ సదస్సులను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మూడు రోజులపాటు నిర్వహించే క్యాంప్‌లో ఇళ్లపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకునేందుకు వినియోగదారులకు స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్పీడీసీఎల్, టీజీ రెడ్కో అధికారులు, బ్యాంకర్లు, వెండర్లు ఒకే వేదికపై అందుబాటులో ఉండటంతో ప్రజలకు అవసరమైన సమాచారం, సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాలు, ఉద్యోగులు నివసించే కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి సోలార్‌పై ప్రచారం నిర్వహించాలని సూచించారు.క్యాంప్‌లో సుమారు 10 స్పాట్ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ఈఆర్సీ సభ్యుడు శశిభూషణ్ కాచే, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, బుద్దర్తి బుచ్చయ్యతో పాటు విద్యుత్ శాఖ అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్, వెండర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ఆర్ట్ వేదికపై మంథని చిన్నారుల సత్తా















**మంథని, అక్టోబర్-01, నేటి శుభోదయ :** మంథని ప్రాంతంలోని ఎస్ఎస్ఆర్‌కే అకాడమీలో ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ వద్ద శిక్షణ పొందుతున్న చిన్నారులు అంతర్జాతీయ స్థాయి ఆర్ట్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఆఫ్రికాలోని మోరోక ప్రాంతంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఆర్ట్ పోటీల్లో తొలిసారిగా పాల్గొని ప్రశంసాపత్రాలు అందుకున్నారు.త్రీడీ ఆర్టిస్ట్ కుమార్తె హిమాని, స్వీడన్‌కు చెందిన బృహతీ, విశాఖపట్నానికి చెందిన సాక్షి పోటీల్లో పాల్గొని అంతర్జాతీయ ప్రశంసాపత్రాలను ఇమెయిల్ ద్వారా అందుకున్నారు. చిన్నారుల ప్రతిభపై అకాడమీ నిర్వాహకులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా త్రీడీ ఆర్టిస్ట్ మాట్లాడుతూ అకాడమీ ద్వారా మరింత మంది చిన్నారులకు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీ ద్వారా కనీసం 50 మంది చిన్నారులను అంతర్జాతీయ వేదికకు పరిచయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.

# విద్యుత్ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - డి ఈ రత్నాకర్ రావు

- సూర్యగర్ పథకంతో విద్యుత్ వినియోగదారులకు ఎంతో మేలు
- నేడు, రేపు ఎల్లుండి (శుక్ర, శని, ఆదివారం) లలో శివరాంపల్లి సిఎస్సి లో సూర్య పథకంపై అవగాహన
- సూర్యగర్ పథకంపై శాఖ అధికారులు, బ్యాంకర్లు, సోలార్ కంపెనీలు ప్రజలకు అవగాహన కల్పిస్తారు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 1, నేటి శుభోదయ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్తు వినియోగదారుల కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ డివిజనల్ ఇంజనీర్ పి రత్నాకర్ రావు ప్రజలకు సూచించారు. శివరాంపల్లి విద్యుత్తు కార్యాలయంలో విద్యుత్తు ఇంటిగ్రేటెడ్ వినియోగదారుల కేంద్రం (ICSC) నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. శుక్ర, శని, ఆదివారం లలో ఈ కేంద్రం తెరిచి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ మూడు రోజులు సూర్యగర్ పథకం పై విద్యుత్ శాఖ అధికారుల అవగాహన, ఏర్పాటు చేసుకోవటానికి సోలార్ కంపెనీలు ప్రతినిధులు, రుణం మంజూరు కోసం బ్యాంకర్లు అందుబాటులో ఉంటారన్నారు.ఈ కేంద్రంలో కొత్తగా విద్యుత్ కనెక్షన్, సూర్యకర్ పథకం పై అవగాహన, సూర్యగర్ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ పథకాలపై అవగాహన పెంపొందించుకోటానికి ఈ మూడు రోజులు సందర్శించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు.




# తాళ్ల రాంపూర్ లో విడిసి వేధింపులు అవాస్తవం

## - కుల, గ్రామ బహిష్కరణ అనేది వట్టిమాటలు




**నిజామాబాద్ , అక్టోబర్ 01, నేటి శుభోదయ :** తాళ్ల రాంపూర్ గ్రామంలో విడీసీ అనేది లేదు.విడీసీ వేధింపులు అనే మాట అవాస్తవమనిగ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయాల లబ్ధి కోసమే గౌడ కులస్తులు గ్రామస్తుల పైన బహిష్కరణ పేరిట తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....కుల బహిష్కరణ,గ్రామ బహిష్కరణ,సాంఘిక బహిష్కరణ అనేది వట్టిమాటేనని అసలు మా గ్రామంలో విడీసీ అనేది లేదన్నారు.గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం తగాదాలు మొదలయ్యాయని,జిల్లా అధికారులు,పోలీసులు గ్రామానికి వచ్చి విచారణ చేపట్టి గొడవలు సద్దుమణిగెల చేశారన్నారు.తిరిగి ఇప్పుడు అదే రకమైన ఆరోపణలతో మళ్లీ తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు.ఇప్పటికి గ్రామంలో జరిగే ఏ ఉత్సవమైన కలిసికట్టుగా చేసుకుంటామని గుర్తు చేశారు.వారి తప్పుడు ఫిర్యాదు మేరకు మహిళ లు అని చూడకుండా పోలీసులు విచక్షణరహితంగా దాడి చేశారని విచారం వ్యక్తం చేశారు.గౌడ కులస్తులు ఏది చెప్తే పోలీసులు అది చేస్తున్నారని,మాకు అన్యాయం జరిగిందని ఫిర్యాదులు చేస్తే పట్టించుకోవడం లేదని ఆరోపించారు.కుల బహిష్కరణ,గ్రామ బహిష్కరణ అనేది వట్టిమాటేనని అసలు మా గ్రామంలో విడీసీ అనేది లేదన్నారు.గ్రామస్థులు ఎవ్వరు కూడా గౌడ కులస్థులను డబ్బులు డిమాండ్ చేయలేదన్నారు.బహిష్కరణ చేశారని ఆరోపణలు చేస్తున్నవారు మా గ్రామంలో అన్ని రకాల పనులు చేసుకుంటూ అనవసరమైన ఆరోపణలు మాపైన రుద్దుతూ తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు.రాజకీయ లబ్ధి కోసమే గ్రామంలో నిప్పు రాజేస్తున్నారన్నారు.మా పైన పెట్టిన తప్పుడు కేసులను తక్షణమె ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో క్యాదం దేవేందర్,బావులు,గుండ్ల ఉషన్న,రాజారాం, శ్రీనివాస్,వడ్ల సుదర్శన్,తెనుగు సత్యనారాయణ, బాలకృష్ణ, లింబవ్వ, లక్షి , లావణ్య, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# భూముల రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉంచొద్దు

- మూడు రోజులు దాటితే కారణాలు వెల్లడించాలి..
- భూ రీసర్వేను వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ ఎన్. రవి



**నేటి శుభోదయ, హనుమకొండ ,అక్టోబర్ 01 :** తహసీల్దార్ కార్యాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్లను అనవసరంగా పెండింగ్‌లో ఉంచవద్దని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్రంగా పరిగణించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో తహసీల్దార్లతో భూముల రిజిస్ట్రేషన్లు, భూ రీసర్వే అంశాలపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్. రవి మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్ కోసం చలానా చెల్లించిన తర్వాత మూడు రోజులకు మించి దరఖాస్తును పెండింగ్‌లో ఉంచితే అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ఎందుకు నిలిపివేశారనే విషయాన్ని సంబంధిత దరఖాస్తుదారులకు తెలియజేస్తూ నోటీసు జారీ చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే దరఖాస్తుదారులు ఆర్డీఓలు, అదనపు కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. భూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పారదర్శకత పాటించాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే ఆయా మండలాల పరిధిలో భూ రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అదనపు కలెక్టర్ సూచించారు. సర్వేయర్లతో సమన్వయం చేసుకుంటూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సర్వే సందర్భంగా రైతులకు ఏవైనా సమస్యలు తలెత్తితే వారితో చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్‌తో పాటు జిల్లాలోని తహసీల్దార్లు పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620